# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 135 | పేజీలు : 08 | శనివారం | 23-05-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.




2

## కస్టడీ పిటిషన్ విచారణ వాయిదా


- కస్టడీ పిటిషన్ విచారణ వాయిదా
- మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసు విచారణ కోసం భగీరథ్ ను కస్టడీకి ఇవ్వాలని పోలీసుల పిటిషన్
- విచారణను ఈ నెల 26వ తేదీకి వాయిదా వేసిన కోర్టు



2

## బెయిల్ పిటిషన్ కొట్టివేత

- వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు షాక్..
- డ్రైవర్ హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న అనంతబాబు
- బెయిల్ పిటిషన్ కొట్టివేసిన రాజమండ్రి స్పెషల్ కోర్టు
- రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న అనంతబాబు



I would like to thank the Government of Telangana for giving me the opportunity to serve as the Chairperson of the Telangana Education Commission.

As we have completed the task of submitting a comprehensive report on education with recommendations, I am submitting my resignation to the post of Chairperson, Telangana Education Commission.

Yours sincerely

(Akunuri Murali, IAS retd)

2

## ఆకునూరి మురళి రాజీనామా

- తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి రాజీనామా
- పదవీకాలం నాలుగు నెలలు ఉండగానే రాజీనామా
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి రాజీనామా అందజేత
- అప్పగించిన బాధ్యత పూర్తి కావడంతో రాజీనామా చేస్తున్నట్లు వెల్లడి

## కిడ్నీ మార్పిడిలో నిమ్స్ రికార్డు..

వైద్యులను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

- కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సల్లో నిమ్స్ ఘనత
- 2000 ఆపరేషన్లు పూర్తి చేసి దేశంలో మూడో స్థానంలో నిలిచిన ఆసుపత్రి
- వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి
- 95 శాతం ఆపరేషన్లు ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా నిర్వహించడం విశేషం
- దక్షిణ భారత దేశంలో కిడ్నీ మార్పిడులలో నిమ్స్ మొదటి స్థానం

2

## కలిసి డ్రామాలు ఆడుతున్నారు



2

- బండి భగీరథ్ అరెస్టు విషయంలో రేవంత్ రెడ్డి అలా, బండి సంజయ్ ఇలా: కేటీఆర్ విమర్శలు
- బండి సంజయ్ లొంగుబాటు అంటే, రేవంత్ రెడ్డి అరెస్టు అంటున్నారని ఆగ్రహం
- ఇద్దరు తోడు దొంగలు కలిసి డ్రామాలు ఆడుతున్నారని విమర్శ
- రేవంత్ రెడ్డికి హైట్ మాత్రమే తక్కువ కాదు బుర్ర కూడా తక్కువ అని ఎద్దేవా

**హైదరాబాద్ పల్స్,హైదరాబాద్**

బండి భగీరథ్ లొంగిపోయాడని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ చెబితే, పోలీసులే అరెస్టు చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆయన లొంగుబాటు అంటే, ఈయన అరెస్టు అని చెప్పడం విడ్డూరమని అన్నారు. ఇద్దరు తోడు దొంగలని, వారు కలిసి డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డికి హైట్ ఒక్కటే తక్కువ అనుకున్నానని, కానీ బుర్ర కూడా తక్కువేనని ఎద్దేవా చేశారు.బండి భగీరథ్‌కు ముందస్తు బెయిల్ కోసం

## వారికి రిజర్వేషన్లు అవసరమా?

**సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు**

జస్టిస్ బి.వి. నాగారత్న, ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యలు

2



**హైదరాబాద్ పల్స్,డెస్క్**

రిజర్వేషన్ల అంశంపై శుక్రవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. వెనుకబడిన తరగతుల్లోని ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందిన కుటుంబాల పిల్లలకు రిజర్వేషన్ ప్రయోజనాలను కొనసాగించాలని కోరడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. తల్లిదండ్రులిద్దరూ ఐఏఎస్ అధికారులుగా ఉన్న పిల్లలకు వీటి అవసరం ఏంటని ప్రశ్నించింది. ఈ మేరకు జస్టిస్ బి.వి. నాగారత్న, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యలు చేసింది. వెనకబడిన తరగతుల్లోని సామాజికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందిన వర్గాలకు (క్రీమీలేయర్) రిజర్వేషన్ ప్రయోజనాలకు సంబంధించి దాఖలైన ఓ పిటిషన్‌పై విచారణ చేపట్టింది."తల్లిదండ్రులిద్దరూ ఐఏఎస్‌లు సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్నారు.

## ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తాం

**బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తాం: హరీశ్ రావు**

- ఫార్మా సిటీని మళ్లీ పునరుద్ధరిస్తామని వెల్లడి
- అమెరికా పర్యటనలో వ్యాఖ్యలు
- 16 వేల ఎకరాల భూసేకరణ పూర్తైందని వెల్లడి
- కేంద్ర పర్యావరణ శాఖ అనుమతులూ వచ్చాయన్న మాజీ మంత్రి
- వేరే అవసరాలకు వాడితే భూములు వెనక్కి ఇవ్వాలని డిమాండ్

2



**హైదరాబాద్ పల్స్,హైదరాబాద్**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్ట్‌పై బీఆర్ఎస్ కీలక నేత, మాజీ



2

## వడ్డీలేని రుణాలు

- మహిళా సంఘాలకు రుణాలపై భట్టివిక్రమార్క శుభవార్త
- వడ్డీలేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామన్న భట్టివిక్రమార్క
- సంక్షేమ పథకాలు, ఆర్థిక స్వావలంబన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం వంటి వాటికి ప్రాధాన్యత
- వ్యవసాయ రంగంలో లక్ష్యాలను మించి రుణాలు ఇస్తున్నాయని బ్యాంకులకు కితాబు

## కొండపై భక్తుల కిటకిట

*శ్రీవారి దర్శనానికి 24 గంటల సమయం*

- వేసవి సెలవులతో తిరుమలకు పోటెత్తిన భక్తులు
- శ్రీవారి సర్వదర్శనానికి 18 నుంచి 24 గంటల సమయం
- నిండిపోయిన వైకుంఠం క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు
- గురువారం ఒక్కరోజే రూ.4.35 కోట్ల హుండీ ఆదాయం

2




**హైదరాబాద్ పల్స్,డెస్క్**

కలియుగ దైవం తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తుతున్నారు. వేసవి సెలవులు

## కొత్త వేగాన్ని అందించడానికి రెడీ

2



- భారత్, సైప్రస్ సంబంధాలు వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి:మోదీ
- ఉగ్రవాదం కట్టడికి జాయింట్ వర్కింగ్ గ్రూప్
- ఇది భవిష్యత్ దృష్టితో కూడుకున్న అనుబంధం : ప్రధాని మోదీ
- భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం
- భారత్‌కు మద్దతు : సైప్రస్

**హైదరాబాద్ పల్స్,డెస్క్**

భారత్, సైప్రస్‌లు తమ సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచుకున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వెల్లడించారు. భారత్, సైప్రస్ అనుబంధం కాలపరీక్షలో పదేపదే నిలుస్తూ వచ్చిందని ఆయన తెలిపారు. ఇప్పుడు భారత్–సైప్రస్ వ్యూహాత్మక భాగస్వామ్యం ఏర్పాటుతో ఇరుదేశాల సంబంధాలకు కొత్త ఆశయాలు, కొత్త వేగాన్ని అందించడానికి సిద్ధమయ్యామని చెప్పారు. మే 20 నుంచి భారత

కొండపైన వర్తక వ్యాపారులను పొడిగించాలని

## ఎమ్మెల్యే ఎలా సిఫారసు చేస్తారు?

- యాదగిరిగుట్ట దేవస్థానం ఏమైనా ఎమ్మెల్యే సొంత ఆస్తా?....
- స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే22, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదగిరిగుట్ట పట్టణంలోని బిజెపి పట్టణ కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... యాదగిరిగుట్ట కొండపైన ఎన్నో ఏళ్లుగా తిష్ట వేసి అతి తక్కువ కిరాయి దేవస్థానం కు కడుతూ కొత్తవారికి ఉపాధి కల్పన లేకుండా భక్తులను దోపిడీ చేసేటువంటి వర్తక వ్యాపారులకు మద్దతుగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య 10 ఏళ్లు పొడిగించాలని సిఫారసు చేయడం నిజంగా సిగ్గుచేటు దేవస్థానం ఏమైనా ఎమ్మెల్యే సొంత ఆస్తా?... అని మేము అడుగుతున్నాం కోట్ల





ఆస్తిపరులు అయినటువంటి వర్తక వ్యాపారులకు పేదలుగా పేర్కొని తిరిగి వారిని పొడిగించాలని ఈవో కి సిఫారసు చేయడం నిజంగా బాధాకరమైన విషయం ఎన్నో రోజుల నుండి యాదాద్రి లోని వివిధ రాజకీయ పార్టీలు నిరుద్యోగ యువకులు అందరూ కలిసి పోరాటం చేస్తుంటే ఇవేమీ పట్టనట్టు ఎమ్మెల్యే వారిని పొడిగించాలని ఎలా సిఫారసు చేస్తారు?... పట్టణంలోని ఎంతోమంది రైతులు తమ భూములను కోల్పోయి దుకాణాలను కోల్పోయి

## అగ్నిగుండంలా ఆంధ్రప్రదేశ్

**సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు**

- రాష్ట్రంలో ఎండల తీవ్రత, వడగాల్పులపై సీఎం చంద్రబాబు సమీక్ష
- చలివేంద్రాలు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని ఆదేశం
- తీవ్ర ఉష్ణోగ్రతలున్న ప్రాంతాల్లో స్థానికంగా సెలవులు ప్రకటించాలని సూచన
- గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి కొరత లేకుండా చూడాలని స్పష్టం
- ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం

2





**హైదరాబాద్ పల్స్,డెస్క్**

రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వడగాల్పుల తీవ్రత దృష్ట్యా ఏపీలోని కూటమి ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ క్రమంలో,

# కస్టడీ పిటిషన్ విచారణ వాయిదా

మొదటి పేజీ తరువాయి

మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసులో రిమాండ్‌లో ఉన్న బండి భగీరథ్ కస్టడీ పిటిషన్‌పై మల్కాజ్‌గిరి పోక్సో ప్రత్యేక కోర్టులో విచారణ వాయిదా పడింది. కేసు దర్యాప్తులో మరిన్ని వివరాలు సేకరించేందుకు భగీరథ్‌ను తమ కస్టడీకి ఇవ్వాలని పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌పై తదుపరి విచారణను న్యాయస్థానం ఈ నెల 26వ తేదీకి వాయిదా వేసింది.ఒక మైనర్ బాలికను లైంగికంగా వేధించడంతో పాటు, ఆమె ఫొటోలను సోషల్ మీడియాలో పెడతానని బెదిరించినట్లు భగీరథ్‌పై ఫిర్యాదు అందింది. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి ఆయన్ను అరెస్ట్ చేశారు. ఈనెల 26న కోర్టు పోలీసుల కస్టడీకి అనుమతి ఇస్తుందా లేదా అనేది తేలనుంది.

## బెయిల్ పిటిషన్
# కొట్టివేత

మొదటి పేజీ తరువాయి

డ్రైవర్ సుబ్రమణ్యం హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు రాజమండ్రి స్పెషల్ కోర్టులో తీవ్ర ఎదురుదెబ్బ తగిలింది. సాక్షులను బెదిరించిన కేసులో తనకు రెగ్యులర్ బెయిల్ ఇవ్వాలని కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం పూర్తిగా కొట్టివేసింది.తనకు అనుకూలంగా సాక్ష్యం చెప్పకపోతే చంపేస్తానంటూ ఈ కేసులోని నలుగురు కీలక సాక్షులను అనంతబాబు బెదిరించినట్లు బాధితులు సర్పవరం పోలీసులకు ఫిర్యాదు అందింది. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు ఏప్రిల్ 24న ఆయన్ను అరెస్ట్ చేయగా.. ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.మరోవైపు, డ్రైవర్ సుబ్రమణ్యం హత్యకేసులో సాక్షుల విచారణ కోర్టులో వేగంగా సాగుతోంది. కీలక సాక్షులైన మణికంఠ, శివదుర్గాప్రసాద్‌లు ఘటన జరిగిన సమయంలో తాము చూసిన వివరాలను జడ్జికి వివరించగా, కోర్టు వారి వాంగ్మూలాలను రికార్డు చేసింది. ఈ నెల 26వ తేదీ వరకు మిగిలిన సాక్షుల విచారణ కొనసాగనుండగా.. ఆ తర్వాత ఎమ్మెల్సీ అనంతబాబును కూడా కోర్టు విచారించే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ హత్యకేసులో ఆయన బెయిల్‌ను కోర్టు రద్దు చేసిన సంగతి తెలిసిందే.

# కలిసి డ్రామాలు ఆడుతున్నారు


మొదటి పేజీ తరువాయి

ప్రయత్నాలు చేశారని, కానీ హైకోర్టులో అనుకూలంగా తీర్పు రాలేదని కేటీఆర్ తెలిపారు. ఒక అమ్మాయికి అన్యాయం జరిగితే ఆ అమ్మాయి వివరాలు బయటపెట్టింది బీజేపీవారే అన్నారు. పేట్ బషీరాబాద్‌లో 15 మందిపై కేసులు నమోదయ్యాయని, వారంతా బీజేపీవారే అన్నారు.ఇటీవల ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణ పర్యటనకు వచ్చి చావు కబురు చల్లగా చెప్పారని విమర్శించారు. రైతులు యూరియా ఉపయోగించడం తక్కువ చేయాలని, ప్రజలు బంగారం కొనుగోలు తగ్గించాలని చెప్పారని గుర్తు చేశారు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నంత కాలం వచ్చే సీజన్‌లో కూడా రైతులకు ఇబ్బంది తప్పదని అన్నారు. రాష్ట్రంలో గన్నీ బ్యాగులు దొరకడం లేదు కానీ గన్‌లు మాత్రం బాగా దొరుకుతున్నాయని కేటీఆర్ విమర్శించారు.

## కొండపైన వర్తక వ్యాపారులను పొడిగించాలని
# ఎమ్మెల్యే ఎలా సిఫారసు చేస్తారు?

మొదటి పేజీ తరువాయి

ప్లాట్లను కోల్పోయి వాళ్ళకు సరైన నష్ట పరిహారం అందలేదు. మరి వీళ్ళు ఏం కోల్పోయారని వీళ్ళను తిరిగి పొడగింపు ఇస్తారని చెప్పి మేము అడుగుతున్నాం కావున తక్షణం ఆ లేఖను ఉపసంహరించుకొని వర్తక సంఘం రద్దు చేసి స్థానికులకు షాపులు వచ్చేలాగా వేలం వేయాలని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో ముందు ఇంకా తీవ్ర పరిణామాలు ఉంటాయని చెప్పి హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మందోజి నరేష్, మండల ప్రధాన కార్యదర్శి గోపగాని ప్రసాద్, సీనియర్ నాయకులు భువనగిరి శ్యాంసుందర్, లంకలపల్లి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శులు ఆవల సత్యనారాయణ, దొమ్మాట ప్రభాకర్, పలుగుల సురేష్, మిర్యాల కృష్ణ, వంశీ, మెరుగు వెంకటేష్, నవీన్, శివర్వత్రి వంశీ, విజయ్ తదితరులు పాల్గొన్నారు


...RLA ILAIAH B.A.
...Alair Assembly Constituency
...ERNMENT WHIP
...a Legislative Assembly

Residence:
3-155/1, Sriram Nagar,
Yadagirigutta - 508 115,
Dist. Yadadri Bhongir
M : +91 9866652347
E-mail: beerlailaiah@gmail.com

Date: 01.05.2026.

To
The Executive Officer,
Sri laxmi Narsimha Swamy Temple,
Yadagirigutta.

Sir,

I would like to bring to your kind notice that Sri Lakshmi Narasimha Swamy Devasthanam Vartaka Welfare Sangham members are carrying out small business stalls for the last many years when no businessman was existing and making livelihood. Their shops were removed on account of the reconstruction programme taken up at the temple. The earlier government Chief Minister gave assurance to construct 114 shops and would be given to them, but the said promise has been forgotten. For the total 114 stalls only 10 shops were given and issued orders with an instruction to run the shops with collective sharing, as per which all the 114 stall runners are paying regularly to the temple by maintaining their families. Our government also promised to provide a permanent solution to their problem during the recent elections.

The government issued orders for payment of monthly rent for 114 shops. The members have paid the total rent along with GST without any dues with a fond hope that the government would allot shops to them.

But so far no shops were started. The shops are very few and the members are many, due to which too many problems and conflicts are happening among them everyday leading to huge unrest. There are total 114 members and their families are fully depending on carrying out their livelihood on these shops since decades. All the 114 members are collectively running the shops through Vartaka sangham. At present 10 shops are running on the hill as per the orders of the government, which are not at all sufficient to cater to the needs of the temple.

Since as per the orders of the Commissioner of Endowments vide No. L3/1166/2022, the period of the present mobile stalls is going to expire by May, 2026, there is a need for renewal of the stalls for further period to resolve various small issues that are arising from time to time. It seems that certain political leaders are creating hindrances in running these stalls with selfish motives.

In this connection, in view of saving the livelihood of 114 poor middle class families on humanitarian grounds, we humbly request your esteemed authority for renewal of the mobile stalls for further period of 10 years according to the G.O. No. 866/2003, wherein there is a provision to give exemption for more than 10 years, in the larger interest of providing continuous livelihood to the poor families depended upon the stalls for several years, on liberal grounds instead of on commercial lines, for which we shall be ever grateful to you.

With regards,

(BEERLA ILAIAH)

## ఆకునూరి మురళి
# రాజీనామా

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ పదవికి ఆకునూరి మురళి రాజీనామా చేశారు. ఆయన పదవీకాలం మరో నాలుగు నెలలు ఉంది. కానీ ఆయన ముందుగానే రాజీనామా చేయడం గమనార్హం. ఈ మేరకు ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి రాజీనామా పత్రాన్ని పంపించారు.తనకు ఇచ్చిన బాధ్యతను పూర్తి చేశానని ఆయన తన రాజీనామా పత్రంలో పేర్కొన్నారు. తనకు అప్పగించిన బాధ్యత పూర్తి కావడంతో రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో విద్యావ్యవస్థ బలోపేతం, సంస్కరణల కోసం ప్రభుత్వం విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసి, దానికి ఛైర్మన్‌గా ఆకునూరి మురళిని నియమించింది. అయితే పదవీ కాలం ముగియడానికి నాలుగు నెలల ముందుగానే ఆయన అకస్మాత్తుగా రాజీనామా చేయడం గమనార్హం.

## అగ్నిగుండంలా
# ఆంధ్రప్రదేశ్

మొదటి పేజీ తరువాయి

చేపట్టాల్సిన సన్నద్ధత చర్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. హీట్‌వేవ్ పరిస్థితులను ఎదుర్కొనేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు రాష్ట్రవ్యాప్తంగా అవసరమైన చోట్ల టెంట్లు, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. వీటి ద్వారా ప్రజలకు చల్లని నీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎండల తీవ్రత అత్యధికంగా ఉన్న ప్రాంతాల్లో పరిస్థితులను బట్టి స్థానికంగా సెలవులు ప్రకటించే విషయాన్ని పరిశీలించాలని దిశానిర్దేశం చేశారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా తాగునీటి సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎండల తీవ్రత, ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్లు మీడియా సమావేశాలు నిర్వహించాలని నిర్దేశించారు.ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌తో పాటు విపత్తు నిర్వహణ, వైద్యారోగ్య, పురపాలక, పంచాయితీరాజ్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కొండపై భక్తుల కిటకిట

మొదటి పేజీ తరువాయి

కావడంతో దేశం నలుమూలల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తుండటంతో తిరుమల గిరులు భక్తజన సంద్రంగా మారాయి. రద్దీ విపరీతంగా పెరగడంతో శ్రీవారి సర్వదర్శనానికి గంటల తరబడి సమయం పడుతోంది.ప్రస్తుతం తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో ఉన్న అన్ని కంపార్ట్‌మెంట్లు, నారాయణగిరి షెడ్లు పూర్తిగా నిండిపోయాయి. దీంతో క్యూ లైన్లు శ్రీవారి సేవా సదన్ వరకు విస్తరించాయి. ఎటువంటి టోకెన్లు లేని భక్తులకు స్వామివారి సర్వదర్శనం కోసం దాదాపు 18 నుంచి 24 గంటల సమయం పడుతోంది. గురువారం నాడు శ్రీవారిని 79,603 మంది భక్తులు దర్శించుకున్నారు. 45,125 మంది తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా శ్రీవారి హుండీ ఆదాయం కూడా భారీగా నమోదైంది. నిన్న ఒక్కరోజే స్వామివారికి హుండీ ద్వారా రూ.4.35 కోట్ల ఆదాయం వచ్చినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు.

# ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తాం

మొదటి పేజీ తరువాయి

మంత్రి హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ఆయన అక్కడ జరిగిన ఓ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని ప్రకటించారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

**భూములను రైతులకు ఇచ్చేయాలి**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 'ఫార్మా సిటీ'ని మళ్లీ పునరుద్ధరిస్తామని హరీశ్ తెలిపారు. ఫార్మా సిటీ కోసం తాము 16 వేల ఎకరాల భూసేకరణ చేశామన్నారు. దానికి కేంద్ర పర్యావరణ శాఖ నుంచి అన్ని క్లియరెన్సులు కూడా వచ్చాయని వెల్లడించారు. ఏ ఉద్దేశంతోనైతే రైతుల దగ్గర నుంచి భూములు తీసుకున్నామో దానికి భిన్నంగా భూమిని వేరే అవసరాల కోసం వాడితే ఆ ల్యాండ్‌ను తిరిగి రైతులకే ఇచ్చేయాలని చట్టం చెబుతోందని తెలిపారు. ఫార్మా సిటీని రద్దు చేసి వేరే ప్రాజెక్ట్ పెడితే చట్ట ప్రకారం ఆ భూములను రైతులకు వెనక్కి ఇచ్చేయాల్సి ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ పేరుతో కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని విమర్శించారు.

**కోర్టులో ప్రభుత్వం అబద్ధాలు**

ఫార్మా సిటీని రద్దు చేయడం లేదని రేవంత్ సర్కార్ హైకోర్టులో కేసు విచారణ సందర్భంగా అబద్ధాలు చెప్పిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఓవైపు కోర్టుకు ఫార్మా సిటీ కొనసాగిస్తామని చెబుతూనే మరోవైపు ఫ్యూచర్ సిటీ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామాలు ఆడుతోందని మండిపడ్డారు. ఫార్మా సిటీ ద్వారా లక్షలాది మంది యువతకు ఉద్యోగావకాశాలు వస్తాయని చట్ట ప్రకారం దాన్నే కొనసాగించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

# వడ్డీలేని రుణాలు

మొదటి పేజీ తరువాయి

మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇచ్చే వడ్డీలేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క చెప్పారు. ప్రజాభవన్‌లో 49వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మల్లుభట్టి విక్రమార్క మాట్లాడుతూ, సంక్షేమ పథకాలు, ఆర్థిక స్వావలంబన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మహిళా సాధికారత, మూసీ పునరుజ్జీవనం వంటి అంశాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని అన్నారు.వ్యవసాయ రంగానికి సంబంధించి లక్ష్యాలను మించి బ్యాంకులు రుణాలు ఇస్తున్నాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. పారిశ్రామిక రంగంలో దేశంలోనే అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి అన్నారు. ఈ క్రమంలో సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు, మహిళలు, దళిత, గిరిజన, యువ పారిశ్రామికవేత్తలకు రుణాల పంపిణీపై బ్యాంకులు మరింత దృష్టి పెట్టాలని అన్నారు.



# వారికి రిజర్వేషన్లు అవసరమా?

మొదటి పేజీ తరువాయి

ఇలా ఒక స్థాయికి చేరుకున్న వ్యక్తులను మినహాయిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నాయి. కానీ, మీరు మాత్రం ఆ మినహాయింపుల్ని ప్రశ్నిస్తున్నారు. ఇది కూడా దృష్టిలో పెట్టుకోవాల్సిన అంశం. విద్యా, ఆర్థికంగా సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్నవారు కూడా మళ్లీ తమ పిల్లలకు రిజర్వేషన్లు కోరుతున్నారు. ఇలాగే కొనసాగితే రిజర్వేషన్ల వ్యవస్థ నుంచి ఎప్పటికీ బయటపడలేము. తల్లిదండ్రులు ఉన్నత స్థాయికి చేరిన తర్వాత పిల్లల పరిస్థితి కూడా మారిపోతుంది. రిజర్వేషన్ల అమలులో సమతుల్యత అవసరం" అని ఆ పిటిషన్ విచారణలో భాగంగా జస్టిస్ నాగరత్న అన్నారు.రిజర్వేషన్ల ద్వారా లబ్ధి పొంది సామాజిక, ఆర్థిక సాధికారిత తర్వాత తమ కుటుంబంలోని తర్వాతి తరానికి అదే రిజర్వేషన్ పొందే విషయంలో ఎవరికి వారు పునఃపరిశీలించుకోవాలని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. ఉన్నత స్థితికి చేరుకున్న కుటుంబాలు పదేపదే రిజర్వేషన్ ప్రయోజనాలు పొందడంపై సర్వోన్నత న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది.

# కొత్త వేగాన్ని అందించడానికి రెడీ

మొదటి పేజీ తరువాయి

పర్యటనలో ఉన్న సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్, శుక్రవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. ఈ ద్వైపాక్షిక సమావేశం అనంతరం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో భారత ప్రధాని ప్రసంగించారు.గత దశాబ్ద కాలంలో భారత్‌లోకి సైప్రస్ పెట్టుబడులు దాదాపు రెట్టింపు అయ్యాయని, ఇది ఇరుదేశాల మధ్య పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనమని నరేంద్ర మోదీ తెలిపారు. ఇటీవలె భారత్- యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అనేది రాబోయే రోజుల్లో భారత్ - సైప్రస్‌లకు కొత్త అవకాశాలను సృష్టిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దీని ఊతంతో రాబోయే ఐదేళ్లలో పెట్టుబడులను రెట్టింపు చేయాలనే లక్ష్యాన్ని ఇరుదేశాలు పెట్టుకున్నాయని చెప్పారు.

**ఈ విభాగాల్లో ఎంఓయూలు**

భారత్, సైప్రస్‌లు డిజిటల్ మౌలిక సదుపాయాలు, ఫిన్‌టెక్ నిర్వాహక వ్యవస్థలు, రీసెర్చ్ హబ్‌లు వంటి విభాగాలతో ముడిపడిన పలు అవగాహనా ఒప్పందాల(ఎంఓయూ)పై సంతకాలు చేశాయని ప్రధాని వెల్లడించారు. సంస్థాగత సహకారాలు, విద్యార్థి మార్పిడి కార్యక్రమాలు, ఉమ్మడి శాస్త్రీయ పరిశోధనలను ప్రోత్సహించడంపైనా ఎంఓయూలు కుదిరాయన్నారు. ఇరుదేశాల మధ్య చట్టబద్ధమైన వలసలను ప్రోత్సహించే, అక్రమ వలసలను అరికట్టే ఒప్పందం ఖరారుకు దృఢమైన ఏకాభిప్రాయాన్ని సాధించడంపైనా ఫోకస్ పెట్టాలని నిర్ణయించినట్లు మోదీ తెలిపారు. భారత్- సైప్రస్ మధ్య రాకపోకలు సాగించే వృత్తి నిపుణుల హక్కుల పరిరక్షణకు త్వరలోనే ఒక సామాజిక భద్రతా ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని నిర్ణయించామన్నారు.

**ఉగ్రవాదం కట్టడికి జాయింట్ వర్కింగ్ గ్రూప్**

"ఉగ్రవాదం కట్టడి కోసం ఒక జాయింట్ వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేసే అంశంపై భారత్- సైప్రస్ మధ్య ఎంఓయూ కుదిరింది. తీవ్రవాద భావజాలం, సరిహద్దు ముప్పులను ఎదుర్కోవడానికి ఈ జాయింట్ వర్కింగ్ గ్రూప్ పనిచేస్తుంది. సైబర్ భద్రత, సముద్ర భద్రత, ఉగ్రవాద నిరోధక నెట్‌వర్క్‌ల బలోపేతం, లక్షిత రక్షణ విస్తరణలలోనూ ఇరుదేశాలు కలిసి పనిచేస్తాయి. భారత్, సైప్రస్‌ల మధ్య స్నేహం బలమైనది. ఇది భవిష్యత్ దృష్టితో కూడుకున్నది. ప్రజాస్వామ్యం, చట్టబద్ధమైన పాలన వంటి విలువలకు కట్టుబడి ఉండాలనే ఉమ్మడి నిబద్ధతపై మా భాగస్వామ్యం ఆధారపడి ఉంది. మేం అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని, ప్రాదేశిక సమగ్రతను ప్రగాఢంగా గౌరవిస్తాం. ఈ సూత్రాలను పరిరక్షించడానికి భారతదేశం కట్టుబడి ఉంది" అని ప్రధాని మోదీ తెలిపారు.

**భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం- భారత్‌కు మద్దతు : సైప్రస్**

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం భారత్ చేస్తున్న ప్రయత్నాలకు తమ మద్దతు ఉంటుందని సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ప్రకటించారు. నేటి ప్రపంచ వాస్తవికతలను ప్రతిబింబించేలా భద్రతా మండలి నిర్మాణంలో మార్పులు జరగాలన్నారు. ప్రపంచ వ్యవహారాల్లో పెరుగుతున్న భారత్ పాత్రకు కూడా తమ మద్దతు ఉంటుందని ఆయన తేల్చి చెప్పారు. సైప్రస్‌ను తిరిగి ఏకీకృతం చేసే ప్రయత్నాలకు భారత్ అందిస్తున్న దీర్ఘకాలిక మద్దతును తాము ఎంతగానో గౌరవిస్తామన్నారు. సైప్రస్ గణతంత్ర రాజ్య స్వాతంత్ర్యం, సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతకు స్థిరమైన మద్దతును అందిస్తున్న భారత్‌కు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ధన్యవాదాలు తెలియజేశారు.

**ప్రధాని మోదీ సైప్రస్ పర్యటనతో అద్భుత వేగం**

"గత ఏడాది మోదీ సైప్రస్ పర్యటనతో ఇరుదేశాల భాగస్వామ్యం అద్భుతమైన వేగంతో, దృఢ నిశ్చయంతో ముందుకు సాగింది. ఈ భాగస్వామ్యం ఇప్పటికే భద్రత, రక్షణ, సాంకేతికత, ఆవిష్కరణలు, సముద్ర సహకారం, విద్య, ఆర్థిక అనుసంధానం వంటి కీలక రంగాల్లో స్పష్టమైన ఫలితాలను ఇస్తోంది. మౌలిక సదుపాయాలు, నౌకా రవాణా, ఆర్థిక సహకారం వంటి కీలక రంగాల్లో సహకారం కోసం నేటి సమావేశంలో ఒక జాయింట్ వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేశాం" అని సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ వెల్లడించారు.

# కిడ్నీ మార్పిడిలో నిమ్స్ రికార్డు..

మొదటి పేజీ తరువాయి



హైదరాబాద్ నగరంలోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) యూరాలజీ విభాగం వైద్య చరిత్రలో అరుదైన మైలురాయిని అందుకుంది. ఇప్పటివరకు 2,000 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసి రికార్డు సృష్టించింది. ఈ చారిత్రక ఘనతను సాధించిన నిమ్స్ వైద్య బృందాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.ఈ ఘనతతో నిమ్స్ ఆసుపత్రి.. కిడ్నీ మార్పిడులలో దక్షిణ భారతదేశంలో మొదటి స్థానంలో, దేశవ్యాప్తంగా మూడో స్థానంలో నిలిచింది. దేశంలో గుజరాత్‌లోని ఐకేడీఆర్సీ ప్రథమ స్థానంలో, లూధియానా క్రిస్టియన్ మెడికల్ కాలేజీ ద్వితీయ స్థానంలో ఉన్నాయి. నిమ్స్‌లో జరిగిన ఈ 2,000 ఆపరేషన్లలో 1,900 మంది (95 శాతం) రాజీవ్ ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా కిడ్నీ మార్పిడి చేయించుకోవడం గమనార్హం.గడిచిన మూడు సంవత్సరాల నాలుగు నెలల కాలంలోనే నిమ్స్ వైద్యులు 500 కిడ్నీ మార్పిడులు పూర్తి చేశారు. కిడ్నీ బాధితులకు విశేష సేవలు అందిస్తూ, వారి పాలిట వరంగా నిలుస్తున్న నిమ్స్ వైద్య బృందానికి ముఖ్యమంత్రి ప్రశంసలు తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ పేదలకు అత్యాధునిక వైద్యాన్ని అందించడంలో నిమ్స్ ఆదర్శంగా నిలుస్తోందని ఆయన కొనియాడారు.

# భువనగిరి నియోజకవర్గ రైల్వే సమస్యల పరిష్కారానికి జీఎంకు ఎంపీ చామల వినతి





**హైదరాబాద్ పల్స్ న్యూస్ మే22, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పలు రైల్వే సమస్యలను తక్షణమే పరిష్కరించి, ప్రయాణికులకు కనీస వసతులు కల్పించాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి దక్షిణ మధ్య రైల్వే అధికారులను కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన సికింద్రాబాద్ రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే జీఎం కార్యదర్శి మరియు డీజీఎం (కో–ఆర్డినేషన్) శ్రీనివాస్ మల్లాదిని కలిసి, వినతి పత్రాలను అందజేశారు.

**1. భువనగిరి రైల్వే స్టేషన్‌లో వసతుల మెరుగుదల**

స్టేషన్‌ను ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులు, భక్తులు ఉపయోగిస్తున్నారని, ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అక్కడ సౌకర్యాలు అత్యవసరంగా కల్పించాలని కోరారు. అదే విధంగా కాకతీయ ఎక్స్‌ప్రెస్ రైలు ఉదయం భువనగిరి స్టేషన్ లో పాత టైం ప్రకారం నడపాలని కోరారు.

**2. ముఖ్యమైన రైళ్లకు భువనగిరిలో స్టాపేజ్ (హాల్ట్)**

నియోజకవర్గ ప్రజల దీర్ఘకాలిక డిమాండ్ దృష్ట్యా, కింది కీలక ఎక్స్‌ప్రెస్ రైళ్లను భువనగిరి స్టేషన్‌లో ఆపాలని విజ్ఞప్తి చేశారు. పద్మావతి ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నంబర్ 12764)కోణార్క్ ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నంబర్ 11020) శాతవాహన ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నంబర్) 12714)
భద్రాచలం – మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నంబర్) 12745) తెలంగాణ ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నంబర్) 12723,బీబీనగర్‌లి సికింద్రాబాద్ నుండి యాదగిరిగుట్ట వరకు పొడిగించిన ఎంఎంటీఎస్ రైలు కొరకు ఇండ్లు కోల్పోయిన 70 మంది బాధితులకు న్యాయం చేయాలనే కొరారు.

**3. వంగపల్లి - యాదగిరిగుట్ట**

మధ్య రైల్వే అండర్‌పాస్ నిర్మాణం యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని వంగపల్లి – యాదగిరిగుట్ట మధ్య ఉన్న రైల్వే అండర్‌పాస్ లేకపోవడం వల్ల దీనివల్ల నిత్యం ట్రాఫిక్ జాంలు, ప్రమాదాలు జరుగుతున్నాయని అండర్‌పాస్‌ను మంజూరు చేసి, ఆధునిక టూ వే బ్రిడ్జ్ నిర్మించాలని కొరారు. ఈ వినతులపై డీజీఎం మరియు జీఎం సెక్రటరీ శ్రీనివాస్ మల్లాది సానుకూలంగా స్పందించారు. భువనగిరి నియోజకవర్గ ప్రజల, ప్రయాణికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రజా ఉపయోగకర పనులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రాధాన్యత ప్రాతిపదికన త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

## ఇందిరమ్మ ఇండ్లు పూర్తి అయ్యేందుకు

# శ్రద్ధ చూపని సర్పంచులు



**నత్తకే నడక నేర్పుతున్న నిర్మాణాలు**
**సగం కంటే తక్కువగా పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లు**
**లబ్ధిదారులకు కంటనీరు పెట్టిస్తున్న మేస్త్రీలు**

హైదరాబాద్ పల్స్ న్యూస్, మే22, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : పేద నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేరేందుకు ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం రాజపేట మండలంలో నతకే నడక నేర్పినట్లుగా ఉంది. సగం కంటే తక్కువ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి కావడం అందుకు నిదర్శనం. మండలంలో కొందరు సర్పంచులు మాత్రమే నూరు శాతం ఇందిరమ్మ ఇండ్లు పూర్తి అయ్యేందుకు కృషి చేస్తుండగా మిగిలిన వారు శ్రద్ధ చూపడం లేదని విమర్శలు వస్తున్నాయి. దీంతో పనుల్లో వేగం తక్కువగా ఉంది. మండలంలో 23 గ్రామపంచాయతీలో 484 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా కేవలం 190 ఇండ్లు మాత్రమే పూర్తయ్యాయి. మరో 87 ఇండ్లు పూర్తి అయ్యే దశలో ఉన్నట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. జూన్ 2వ, తేదీ నాటికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావాలని అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ పరిస్థితులు మాత్రం ఆ విధంగా కనబడడం లేదు. జాల గ్రామంలో 12 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా కేవలం రెండు మాత్రమే పూర్తయ్యాయి. కొత్తజాల లో ఐదు ఇండ్లు మంజూరు కాగా కేవలం ఒక ఇల్లు మాత్రమే పూర్తయింది. మండల కేంద్రమైన రాజాపేటలో కూడా ఇండ్ల నిర్మాణాలు వేగంగా సాగడం లేదు. 41 ఇండ్లు మంజూరీ కాగా 15 ఇండ్లు పూర్తయ్యాయని మరో 5 ఇండ్లు పూర్తి అయ్యే దశలో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. చల్లూరు లో 27 కు గాను ఐదు ఇండ్లు, కాల్వపల్లి లో 20 ఇండ్లకు గాను ఐదు ఇండ్లు , పాముకుంటలో 24 ఇండ్లకు గాను ఆరు ఇండ్లు, దత్తత గ్రామమైన బూరుగుపల్లి గ్రామానికి 28 ఇండ్లు మంజూరు కాగా కేవలం నాలుగు ఇండ్లు మాత్రమే పూర్తయ్యాయని అధికారుల లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. కాగా రఘునాథపురం గ్రామానికి 43 ఇండ్లు మంజూరి కాగా 27 ఇండ్లు పూర్తి కావడంతో పాటు మరో 10 ఇండ్లు పూర్తయ్య దశలో ఉన్నట్లు కలెక్టర్ కు పంపిన నివేదికలు చెబుతున్నాయి. లక్ష్మక్క పల్లి గ్రామానికి 8 ఇండ్లు మంజూరు కాగా 4 పూర్తి త్వరలోనే మిగిలిన 4 పూర్తికానున్నట్లు గృహనిర్మాణ శాఖ అధికారులు చెబుతున్నారు. రఘునాథపురం, లక్ష్మక్కపల్లి గ్రామాల లబ్ధిదారులను ఆయా గ్రామాల నాయకులు ప్రోత్సహిస్తూ నూరు శాతం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి కోసం కష్టపడుతూ అడుగులు వేస్తున్నారు. పరిస్థితిని బట్టి చూస్తే రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరిలో కోతపడే ప్రమాదం కనిపిస్తుంది. ముఖ్యంగా మేస్త్రీల అలసత్వం, వారి స్వార్థం కోసం కొందరు మేస్త్రీలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఖర్చును మూడు రెట్లు పెంచి లబ్ధిదారులను ఆర్థికంగా నష్టపెడుతూ అవస్థలు పడేలా చేస్తున్నారు. నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపడితే 8 లక్షల రూపాయల లోపు డబ్బులు మాత్రమే ఖర్చు అయ్యే పరిస్థితులు ఉండగా కొందరు మేస్త్రీలు స్వార్థం కోసం 12 నుండి 15 లక్షల రూపాయల ఖర్చు అయ్యేలా అదనంగా పనులు చేస్తూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులపై అడ్డగోలు ఆర్థిక భారాన్ని మోపుతున్నారు. ఎలివేషన్ ప్రహరీ గోడ లాంటి నిర్మాణాలు చేస్తూ మేస్త్రీలు నానా తిప్పలు పెడుతున్నారు. బూరుగుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసేందుకు మెటీరియల్ తో సహా ఎనిమిది లక్షల వరకు మేస్త్రిలు చేపట్టగా, ఇతర గ్రామాల్లో 12 నుండి 13 లక్షల రూపాయల వరకు మేస్త్రిలు కాంట్రాక్టు తీసుకొని లబ్ధిదారులకు కంటనీరు పెట్టిస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత గృహ నిర్మాణ శాఖ అధికారులు కూడా నోరు మెదపకుండా లబ్ధిదారులకు అన్యాయం చేస్తున్నారు. దీంతో కొందరు లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోకుండా తప్పని పరిస్థితుల్లో మంచి రోజులు ఉన్నాయనే ఉద్దేశంతో గృహప్రవేశం చేసుకున్నారు. ఏది ఏమైనా రాజపేట మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి కాకపోవడం తో ఈ ప్రభావం రెండో విడత ఎంపికపై పడనున్నట్లు అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ప్రభుత్వం అందిస్తున్న జీరో కరెప్టెడ్ లో మొదటి స్థానంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.

# మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్ సమావేశాలు

**వి.కే.సి.ఎం మైన్ , ఏరియా స్టోర్స్ , వి.టి.సి, సివిల్ రుద్రంపూర్ డిస్పెన్సరీ విభాగాలలో మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్ సమావేశాలు**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 22, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** శుక్రవారం న కొత్తగూడెం ఏరియా లో మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్ నిర్వహిస్తున్న సమావేశాలలో భాగంగా ఉదయం 7 గంటలకు వికేసిఎం ఆ ఏరియా స్టోర్స్ నందు మధ్యాహ్నం 3గంటలకు సివిల్, ఎస్‌డపిసి, డిస్పెన్సరీ ఎంవిటిసి డిపాఎర్ట్మెంట్ లకు ఎంబిటిసి నందు మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు సంస్థ యొక్క ప్రస్తుత పరిస్థితులు, బహిరంగ మార్కెట్లో నెలకొన్న పోటీ, నాణ్యత ప్రమాణాలు, ఆర్థిక పరిస్థితులు తదితర అంశాలపై ఉద్యోగులకు అవగాహన కల్పించారు.ప్రతి ఉద్యోగి క్రమశిక్షణతో విధులు నిర్వహించి సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరారు. గతంలో సాధించిన ఘన విజయాలను స్ఫూర్తిగా తీసుకుని, నాణ్యమైన ఉత్పత్తి సాధనకు కృషి చేయాలని సూచించారు.సమావేశాలలో ఉత్పత్తి, ఉత్పాదకత, యంత్రాల వినియోగం, ఆర్థిక వ్యవహారాలు, లాభనష్టాలు, నాణ్యత, రక్షణ, సంక్షేమ కార్యక్రమాలు వంటి అంశాలపై అధికారులు వివరించారు. సంస్థ ఎదుర్కొంటున్న సవాళ్లు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన చర్యలు,గనుల పరిస్థితులు పోటీ పరిస్థితులపై ఉద్యోగులకు అవగాహన కల్పించారు.ఉత్పత్తి ప్రక్రియలో ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా వ్యవహరించి, విధుల పట్ల నిబద్ధతతో పని చేయాలని సూచించారు. సమయపాలన, రక్షణ నియమాల పాటింపు సమర్థవంతమైన పనితీరుతో అధిక ఉత్పత్తి సాధించవచ్చని తెలిపారు. ప్రతి ఉద్యోగి రెగ్యులర్‌గా విధులకు హాజరవుతూ ఉత్పత్తి లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని, సంస్థ అభివృద్ధే ఉద్యోగుల భవిష్యత్‌కు బలమని వివరించారు. ఉత్పత్తి పెంపుతో పాటు



నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించడం ద్వారా మార్కెట్లో సింగరేణి బొగ్గుకు మరింత ఆదరణ లభిస్తుందని పేర్కొన్నారు.మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం యొక్క ఉద్దేశమును సింగరేణి సంస్థ యొక్క ఉత్పత్తి, ఉత్పాదకత, మిషనరీ పనితనం, ఉత్పత్తి వ్యయం ఉద్యోగుల సంక్షేమ కొరకు సింగరేణి సంస్థ తీసుకుంటున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన ఉద్యోగులందరికీ వివరించడం జరిగింది.ఈ సమావేశంలో ప్రాజెక్టు ఆఫీసర్ నరసింహారావు,ఏజిమఎం (ఫైనాన్స్) బీబత్స డి.జి.ఎం. (ఐఈడి) యోహన్ .ఎస్.ఈ) నాగబుషణం, డిజిఎం (ఏరియా స్టోర్స్) లక్ష్మణమూర్తి , వికేసిఎం మేనేజర్ మురళి, ప్రాజెక్టు ఇంజనీర్ హరిప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎల్ .తిరుపతి ,వీ.టి.సి మేనేజర్ లక్ష్మణ్ ,ఏరియా సేఫ్టీ ఆఫీసర్ అభిలాష్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఐఈడి) వి.మణి (ఏఐటిషయూసి) పిట్ సెక్రెటరీ ఎం.ఆర్.కే ప్రసాద్ , (ఐ.ఎన్.టి.యూ.సి) పిట్ సెక్రెటరి గోపు కుమార్ ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు పెరుగన్నం, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**మానవత్వం చాటుకున్న వార్డు సభ్యులు గుర్రం శ్రవణ్ కుమార్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్ మే22, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండల కేంద్రానికి చెందిన 8వ, వార్డు సభ్యులు గుర్రం శ్రవణ్ కుమార్ మానవత్వాన్ని చాటుకున్నారు. శుక్రవారం ఉపాధి కూలీ పని చేస్తున్న కూలీలకు పెరుగన్నం మజ్జిగ ప్యాకెట్లను స్వయంగా అందజేశారు. ఉపాధి కూలీ పని చేస్తున్న స్థలానికి వెళ్లి కూలీలకు పెరుగన్నం స్వయంగా వడ్డించి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. మరుసటి రోజు నిమ్మరసాన్ని ఇవ్వనున్నట్లు గుర్రం శ్రవణ్ కుమార్ చెప్పారు. గుర్రం శ్రవణ్ కుమార్ అందిస్తున్న సేవా సహాయ కార్యక్రమాలకు కృతజ్ఞతలు చెబుతూ ఉపాధి కూలీలు సంతోషం వ్యక్తం చేశారు. ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో ముందుంటున్న గుర్రం శ్రవణ్ గత కొన్ని సంవత్సరాల నుండి ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తున్నారు. ఆయన సేవలు ఆదర్శంగా ఉన్నాయని పలువురు అభినందించారు. ఉపాధి కూలీలకు అందించిన సహాయ సహకారం పట్ల ఇన్చార్జి ఎంపీడీవో అల్లం ఇన్నారెడ్డి, ఈజీఎస్ ఏపీవో కర్ణాకర్ లు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# సీఎం రాకతో ఆలేరు నియోజకవర్గంకు మహర్దశ....

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడిశెట్టి సురేందర్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే22, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** అభివృద్ధి ప్రధాతగా కొనసాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదగిరిగుట్టకు వస్తున్న సందర్భంగా ఆలేరు నియోజకవర్గంకు మహర్దశ రానుందని, అనేక అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కానున్నయని రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడిశెట్టి సురేందర్ అన్నారు. శుక్రవారం ఆయన రాజపేట విలేఖరులతో మాట్లాడారు. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో యాదగిరిగుట్టలో 100 కోట్ల రూపాయల పనులకు శంకుస్థాపన చేస్తున్న ముఖ్యమంత్రికి ప్రజలు భక్తుల పక్షాన సురేందర్ కృతజ్ఞతలు చెప్పారు. ముఖ్యమంత్రి సన్నిహితులుగా కొనసాగుతున్న బీర్ల ఐలయ్య ఆలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ప్రత్యేక నిధులు మంజూరి కోసం చేస్తున్న కృషి అమోఘం అన్నారు. సీఎం రాకతో రాజపేట మండలంతో పాటు అన్ని మండలాలకు ప్రత్యేక అభివృద్ధి పనులు రానున్నట్లు ఆయన చెప్పారు.

# జాతీయ రహదారి వద్ద మంజీర పైప్ లైన్ కి పగుళ్లు... కాలనీలో కలుషిత నీటి ఆందోళన



**రామచంద్రపురం, హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 22 :** రామచంద్రపురం డివిజన్‌లో ప్రజలకు తాగునీటి సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయి. నిన్న రాత్రి జాతీయ రహదారి వద్ద మంజీర వాటర్ పైప్‌లైన్ పగిలిపోవడంతో సమీపంలోని ఒక షాపులోకి పూర్తిగా నీరు చేరి నష్టం వాటిల్లింది. ఘటనతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో నేడు జలమండలి అధికారులను సంఘటనా స్థలానికి పిలిపించి పరిస్థితిని ప్రత్యక్షంగా చూపించారు. కాలనీలో సరైన మంచినీటి సరఫరా లేకపోవడం, వచ్చిన నీరు కూడా తరచుగా కలుషితంగా ఉండడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నివేదించారు. ఈ సందర్భంగా పరమేష్ యాదవ్ మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా విమర్శించారు. "ప్రజలకు ఎప్పటికప్పుడు శుద్ధమైన మంచినీటిని అందించడం అధికారుల బాధ్యత. కానీ ఇక్కడ పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. తాగునీటిలో మురుగునీరు కలవడం ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడటమే" అని మండిపడ్డారు.అలాగే, పైప్‌లైన్ పగిలిన సందర్భాల్లో వెంటనే స్పందించి ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని, సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి నగర్ కాలనీ మాజీ అధ్యక్షుడు పెంట రెడ్డి, జైపాల్ రెడ్డి, నారాయణ, రాజు, భూపాల్ రెడ్డి, మురళి రెడ్డి, రాంబాబు, అప్పల భాస్కర్, బలరాం, నాగేష్‌తో పాటు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను వినిపించారు.

# జల్ జీవన్ మిషన్ ద్వారా...

## ప్రతి ఇంటికీ సురక్షిత త్రాగునీరు అందిస్తాం




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 22, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి::** కుమురం భీం అసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం న్యూఢిల్లీ నుండి కేంద్ర జలశక్తి, గృహనిర్మాణ పట్టణ వ్యవహారాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ జరిగింది. అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్ (స్థానిక సంస్థలు), జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి దత్తారావు, జిల్లా పరిషత్ సీఈఓ లక్ష్మీనారాయణ, మిషన్ భగీరథ ఈఈ సిద్ధిఖ్ పాల్గొన్నారు.జల్ జీవన్ మిషన్ ద్వారా జిల్లాలోని ప్రతి ఇంటికీ సురక్షిత త్రాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని యువరాజ్ మర్మాట్ తెలిపారు. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు కూడా చేపడుతున్నామని వివరించారు.

# వాంకిడిలో గంజాయితో ముగ్గురు అరెస్ట్, ఒకరు పరారీ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 22, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** వాంకిడి మండలం బంబారా గ్రామ పరిధిలో గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేశారు. నిందితులు చునార్కర్ శ్రీకాంత్ (20, బంబారా), ఒక మైనర్ (బంబారా), గణపత్ బావంకర్ (30, మహారాష్ట్ర చంద్రపూర్ జిల్లా రాజుర్) అదుపులోకి వచ్చారు. మరో నిందితుడు ఆదిత్య (బెదోడ గ్రామం, చంద్రపూర్ జిల్లా) పరారీలో ఉన్నారు. నలుగురిపై కేసు నమోదైంది. నిందితుల వద్ద మొత్తం 820 గ్రాముల గంజాయి స్వాధీన మైంది. దాని విలువ సుమారు ?20,500గా అంచనా వేశారు. మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని అసిఫాబాద్ డీఎస్పీ అశోక్ హెచ్చరించారు. అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. వాంకిడి సర్కిల్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, సబ్ ఇన్స్పెక్టర్ మహేందర్ దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

# ఘనంగా జర్నలిస్ట్ షకీల్ జన్మదిన వేడుకలు

## టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు



**హైదరాబాద్ పల్స్, మే 22, షాద్నగర్ :** షాద్ నగర్ టిడబ్ల్యూజేఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా సహాయ కార్యదర్శి, సీనియర్ రిపోర్టర్ షకీల్ అహ్మద్ జన్మదిన సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ మిత్ర బృందం ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు. టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా కేపి, డివిజన్ అధ్యక్షుడు జే రాఘవేందర్ గౌడ్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి సాయి రెడ్డి, గౌరవ అధ్యక్షుడు రాకేష్, కార్యదర్శి కృష్ణ, కోశాధికారి వారణాసి జగన్, ఉర్దూ ఎలక్ట్రానిక్ మీడియా ఛానల్ రిపోర్టర్ ఇక్బాల్, రియాజ్, ఎస్ఆర్ 6 న్యూస్ ఛానల్ రిపోర్టర్ రాజు నాయక్, శ్యాం కుమార్, ఎలికట్ట ఉపసర్పంచ్ అభినవ్, కొత్తపేట ఉస్మాన్ తదితరులు షకీల్ భాయ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల ఐక్యత ఎంతో గొప్పదని కష్టనష్టాల్లో ప్రతి ఒక్కరు పాలుపంచుకొని సంఘాన్ని మరింత పటిష్టవంతం చేసేందుకు పూర్తిగా కృషి చేస్తామని తెలిపారు.

# ప్లాట్ ఆ గుంటన తెలిసే పరిస్థితి లేదు

**ఫార్మ్ ల్యాండ్ పేరుతో మోసం**

**రియల్ ఎస్టేట్ మాఫియా చేతిలో ప్రజలు మోసపోవద్దు**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 22, నారాయణ ఖేడ్ :** ఈ సందర్భంగా నారాయణఖేడ్ సిపిఎం పార్టీ ఏరియా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజక వర్గం వివిధ మండలాల్లో మండల కేంద్రలలో మరియు గ్రామాలలో వందల ఎకరాలలో ఫార్మ్ ల్యాండ్ ఏర్పడ్డాయి ఫార్మ్ ల్యాండ్ పేరుతో మొక్కలు నాటి ఇలా డెవలప్మెంట్ చేస్తామని చెప్తూ రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. అందులో ఒక సమస్య ఏందంటే గుంటగ రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. కానీ ఫార్మ్ ల్యాండ్ కి వెళితే పలకల మీద గుంట మరియు ప్లాట్ అని రాయడం జరిగింది. అసలు అది గుంటన లేదా ప్లాట్ ఆ ప్లాట్ అయితే ఫార్మ్ ల్యాండ్ పేరు ఎందుకు వాడుతున్నారు. ప్లాట్ అయితే లేఅవుట్ పర్మిషన్ తీసుకొని ప్లాట్లుగా అమ్మాలే కానీ అలా జరగడం లేదు. ఈ విషయం అధికారులకు పట్టి పట్టనట్టుగా వివరిస్తున్న పరిస్థితి ఉంది రియల్ ఎస్టేట్ యజమాన్యాల లాభాల కోసం ప్రజల రక్తం పిండి పిప్పి చేసే విధంగా రియల్ ఎస్టేట్ యజమాన్యం ప్రజలను మోసం చేస్తూన్నారు. ఒక దగ్గర భూమి చూయించి మరో దగ్గర రిజిస్ట్రేషన్ కూడా చేస్తూ మోసం చేస్తున్నారు. కావున నారాయణఖేడ్ నియోజకవర్గంలో వివిధ మండలాల్లో ప్రజలను మోసం చేస్తున్న రియల్ ఎస్టేట్ మాఫియాను అరికట్టే విధంగా అధికారులు చొరవ తీసుకొని సర్వేలు చేసి గుంటల వారిగా రిజిస్ట్రేషన్ ఆపాలని డిమాండ్ చేశారు

# ఆర్టిఐ పై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు

**సహ రక్షణ చట్టం రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.కమలాకర్**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 22, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామస్థాయి వరకు సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ ఆధ్వర్యంలో ఆర్టిఐ పై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కొండగుర్ల కమలాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి వరకు ఆర్.టి.ఐ చట్టం బలోపేతం కావాలని, సహ చట్టంలోని సెక్షన్ 26 అనుసరించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్న ఉద్దేశ్యంతో, ప్రభుత్వ అధికారుల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత జవాబుదారితనం పరిపాలన కొరకు, రాజ్యాంగబద్ధంగా ప్రజల చేతుల్లో ఉన్నటువంటి ఏకైక అస్త్రం సహ చట్టం అని అన్నారు. సమాచార హక్కు చట్టంతో పాటు మాదకద్రవ్యాల (డ్రగ్స్) నివారణ, సైబర్ మోసాల పట్ల ప్రజల జాగ్రత్తలు, రోడ్డు ప్రమాదాల నివారణ, ప్లాస్టిక్ నివారణ పర్యావరణ పరిరక్షణ, అడవుల సంరక్షణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం కొరకు తమ సొసైటీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యచరణ చేపట్టడం జరుగుతుందని డా.కమలాకర్ తెలిపారు. యువత విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, చెడు వ్యసనాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అన్నారు. మత్తు కుటుంబాలని చిత్తు చేస్తుందన్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గుర్తు తెలియని వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం తెలుపవద్దని సూచించారు.

# భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 22, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కుమురంభీం అసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం భాగ్యరెడ్డి వర్మ జయంతి కార్యక్రమం జరిగింది. అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్ (స్థానిక సంస్థలు), బి. డేవిడ్ (రెవెన్యూ), జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్, జిల్లా రెవెన్యూ అధికారి డేవిడ్ భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆది హిందూ ఉద్యమ స్థాపకుడైన భాగ్యరెడ్డి వర్మ అనగారిన వర్గాల అభ్యున్నతి, మహిళా విముక్తి కోసం అవిరళంగా పోరాడారని, విద్యాభివృద్ధికి పాఠశాలలు స్థాపించి సమాజంలో మార్పు తీసుకొచ్చారని అధికారులు అభిప్రాయపడ్డారు. ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.



# శిలాఫలకం ధ్వంసం పై కేసు నమోదు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే22, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం కాల్వపల్లి పొట్టిమర్రి మధ్యలో గల బ్రిడ్జి నిర్మాణం శంకుస్థాపన శిలాఫలకం దిమ్మ కూల్చివేతపై కల్వపల్లి మాజీ సర్పంచి ఇంజ నరసయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

# రాత్రి వేళలో తహసిల్దార్ వల్లపు ప్రదీప్ బృందం నిఘా

**రఘునాధపురం వాగులో అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ల పట్టివేత**

**హైదరాబాద్ పల్స్ న్యూస్ మే22, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** నమ్మదగిన సమాచారం మేరకు తహసిల్దార్ వల్లపు ప్రదీప్ రాత్రి వేళలో అక్రమ ఇసుక రవాణా పూర్తిగా అరికట్టి చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు కష్టపడుతున్నారు. రాజపేట మండలంలోని రఘునాధపురం వాగులో రాత్రి వేళలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇద్దరు ట్రాక్టర్ డ్రైవర్లను తహసిల్దార్ వల్లపు ప్రదీప్ బృందం పట్టుకుని పోలీసులకు అప్పగించారు.జీపీవో గజ్వేల్ కవిత ఫిర్యాదు మేరకు ఎస్ఐ లింగారెడ్డి కేసు నమోదు చేశారు. యాదగిరిగుట్ట మండలం ధర్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన పూర్మ రాజేష్, వేముల చందు అనే డ్రైవర్లు, ట్రాక్టర్ యజమాని బెదరబోయిన రాములు సూచనల మేరకు అక్రమంగా ఇసుక తరలించారు.ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. అక్రమ ఇసుక రవాణా నూరు శాతం అరికట్టేందుకు తహసిల్దార్ వల్లపు ప్రదీప్ చేస్తున్న ఎనలేని కృషి, సాహసం పట్ల అన్ని పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు రైతులు ప్రజలు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

# పోడు రైతుల సమస్యలపై బీఆర్ఎస్ స్పందన...

## ఎమ్మెల్యేపై విమర్శలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 22, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలో పోడు రైతులు అటవీ అధికారుల వేధింపులకు గురవుతున్నారని, వారి సమస్యలు పరిష్కరించడంలో స్థానిక ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు విఫలమయ్యారని బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకుడు దోబ్బల మంగేష్ మండిపడ్డారు. దిమ్మ, కర్జెల్లి గ్రామాల్లో బాధిత రైతుల సమస్యను బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వారం రోజుల్లోనే ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను గ్రామాలకు పంపించి బాధితులకు పరిష్కారం హామీ ఇప్పించారని తెలిపారు.ఎన్నికల్లో పోడు భూములకు పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే మూడేళ్లు గడుస్తున్నా ఆ దిశగా ఒక్క అడుగూ వేయలేదని మంగేష్ ప్రశ్నించారు. బండి భగీరథ్ పోక్సో కేసులో నిందితులకు బీజేపీ నాయకులు వత్తాసు పలుకుతున్నారని, మైనర్ బాలికకు జరిగిన అన్యాయంపై మాట్లాడలేని వారికి నైతిక అర్హత లేదని ఆరోపించారు. పోడు రైతులను మోసం చేసిన కాంగ్రెస్, బీజేపీలకు రాబోయే ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# ఆడప బాబ్జి - వెంకటరమణ దంపతుల 35వ పెళ్లిరోజు సందర్భంగా అన్నదానం




**కుత్బుల్లాపూర్, మే 22, హైదరాబాద్ పల్స్ న్యూస్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని సూరారం ప్రాంతానికి చెందిన ఎర్కళ్ రాజు ఆధ్వర్యంలో ఆడప బాబ్జి – ఆడప వెంకటరమణ దంపతుల 35వ వివాహ వార్షికోత్సవ వేడుకలను సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. సూరారం ఎర్కళ్ రాజు తన పుట్టినరోజు కూడా ఇదే రోజున రావడంతో, ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకొని దంపతులు "ఫీడింగ్ స్మైల్స్ ఫౌండేషన్"లో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అవసరమైన వారికి భోజనాలు పంపిణీ చేసి తమ సేవా మనోభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు, స్థానికులు పాల్గొని దంపతులకు శు భాకాంక్షలు తెలిపారు. సమాజ సేవకు ప్రాధాన్యత ఇస్తూ ప్రతి ప్రత్యేక రోజును సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

# 100 రోజుల టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంపై జూమ్ సమీక్ష సమావేశం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 22, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** జిల్లా కార్యాలయం ముందు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సెంట్రల్ టిబి డివిజన్ వారు నిర్వహిస్తున్న 100 రోజుల టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంపై జూమ్ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం మార్చి 24 నుండి జూలై 5 వరకు కొనసాగుతుంది.ఈ సందర్భంగా జిల్లాలో టిబి వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు 92 హై రిస్క్ గ్రామాలను ఎంపిక చేయగా, ఇప్పటివరకు అందులో 45 గ్రామాలలో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సర్వేలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక క్యాంపులకు 7,074 మంది హాజరయ్యారు. మొత్తం 4,698 మందికి స్క్రీనింగ్‌తో పాటు ఛాతీ ఎక్స్-రే పరీక్షలు నిర్వహించారు. అందులో 89 మందిని టిబి వ్యాధిగ్రస్తులుగా గుర్తించి వారికి చికిత్స ప్రారంభించడం జరిగినదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తెలిపారు.ఈ సమావేశంలో పాల్గొన్న మినిస్ట్రీ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్, ఢిల్లీకి చెందిన అడిషనల్ సెక్రటరీ మాట్లాడుతూ జిల్లాలో మిగిలిన గ్రామాలలో కూడా విస్తృతంగా సర్వేలు నిర్వహించి టిబి వ్యాధిగ్రస్తులను గుర్తించాలని సూచించారు.అలాగే క్షయవ్యాధిపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని, ప్రత్యేక ఆరోగ్య క్యాంపులను పెంచాలని అధికారులకు సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిబి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్,క్వాలిటీ మేనేజర్ శృతి డిపియు సలిత తదితరులు పాల్గొన్నారు.

# గిరిధర్ కుటుంబానికి 5 లక్షల చెక్కును అందజేసిన విప్ బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే22, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం ఇక్కుర్తి గ్రామానికి చెందిన అయిలి గిరిధర్ విద్యుత్ షాక్ కు గురై మృతి చెందడంతో తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గిరిధర్ కుటుంబానికి 5 లక్షల రూపాయల నష్ట పరిహార చెక్కును యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ విప్ కార్యాలయంలో బీర్ల ఐలయ్య అందజేశారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

### తరుగు-తేమ పేరుతో దోపిడీని అరికట్టాలి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే22, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** బొమ్మలరామారం మండలంలో శనివారం వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ మండలంలో నాగినేనిపల్లి, బొమ్మలరామారం, చీకటిమామిడి కేంద్రాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలలో పర్యటించి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వడ్లు కొనుగోలు చెయ్యాలని అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో ధాన్యం, కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న తీవ్ర జాప్యం, మౌలిక వసతుల లేమి, 'తరుగు-తేమ' పేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టి, యుద్ధప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వం కొనుగోళ్లు చేపట్టాలని, డిమాండ్ చేసారు. సకాలంలో చెల్లింపులు, ధాన్యం లిఫ్టింగ్ చేసిన వెంటనే ఆలస్యం లేకుండా వారం రోజుల్లోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలి అని డిమాండ్ చేసారు, రైస్ మిల్లర్ల అందరూ కుమ్మకూయి, రైతులకు బస్తాకు కోత పెడుతున్న మిల్లర్లపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాడ్ చేసారు. వారి వెంట పిఎసిఎస్ చైర్మన్ బాల నరసయ్య,సర్పంచులు జ్యోతి బీరప్ప, ఉమాదేవి శ్రీకాంత్, నాగరాజు, మాజీ సర్పంచులు ఆంజనేయులు, శ్రీనివాస్ గౌడ్, దామోదర్, మరియు వార్డు మెంబర్లు బి ఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# మేరు మహిళలకు కుట్టు మిషన్లలో తొలి ప్రాధాన్యత కల్పించాలి

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మేరు సంఘం వినతి




**హైదరాబాద్ పల్స్ న్యూస్ మే22, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** టైలరింగ్ వృత్తినే ప్రధాన జీవనాధారంగా చేసుకుని కుటుంబాలను పోషిస్తున్న మేరు కుల మహిళలకు ప్రజాపాలన ప్రభుత్వం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న "స్వింగ్, కుట్టు మిషన్ టు ఉమెన్" పథకంలో తొలి ప్రాధాన్యత కల్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా మేరు సంఘం నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసిన సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి వెయ్యి చొప్పున బీసీ మహిళలకు కుట్టు మిషన్లు మంజూరు చేస్తున్న నేపథ్యంలో, నిజంగా టైలరింగ్ వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్న మేరు కుల మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, మేరు కులానికి చెందిన అనేక కుటుంబాలు తరతరాలుగా టైలరింగ్ వృత్తినే ఆధారంగా చేసుకుని జీవిస్తున్నాయని తెలిపారు. మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేందుకు ప్రభుత్వం అందిస్తున్న కుట్టు మిషన్లు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. అర్హులైన మహిళలకు పారదర్శకంగా పథకం అమలు చేసి న్యాయం చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా మేరు కుల మహిళలకు టైలరింగ్ ప్రధాన జీవనాధారమని, వారికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో పాటు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సమస్యపై సానుకూలంగా స్పందించి, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. బీర్ల ఐలయ్య మాట్లాడుతూ...నా పీఆర్వో గా పని చేస్తున్న ఆదిమూలం సురేష్ కూడా మేరు కుల బిడ్డనే కావున తప్పకుండా మిషన్ల పంపిణీలో మీకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని బీర్ల ఐలయ్య సంఘం నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా మేరు సంఘం అధ్యక్షులు కాటారం భాస్కర్, గౌరవ అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ, తుర్కపల్లి మండల మేరు సంఘం అధ్యక్షులు,ప్రభుత్వ విప్ పిఆర్వో ఆదిమూలం సురేష్ , ప్రధాన కార్యదర్శి కొట్టూరి రాజమల్లప్ప, కోశాధికారి కొత్త భాస్కర్, ఉపాధ్యక్షులు కొత్త అంజనేయులు, దీకొండ వెంకటేష్, కొత్త గణేష్, మేడిగ భాస్కర్, కొండ వీరేందర్ తదితర సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు



# సీఎం రేవంత్ రెడ్డి పర్యటన...

### ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే22, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్టకు శనివారం ఉదయం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పర్యటన ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా సాగేందుకు అధికారులు చేపట్టిన ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, యాదగిరిగుట్ట టెంపుల్ సిటీ పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, భద్రతా చర్యలు, పారిశుధ్య నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలను పరిశీలించారు. అలాగే ముఖ్యమంత్రి రాక కోసం ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను సందర్శించి, అక్కడ చేపట్టిన సదుపాయాలను పరిశీలించారు. హెలిప్యాడ్ వద్ద భద్రతా ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, ప్రజల రాకపోకలకు సంబంధించిన మార్గదర్శకాలను అధికారులతో చర్చించి అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. యాదగిరిగుట్టకు ముఖ్యమంత్రి రాకతో టెంపుల్ సిటీ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఇస్నాపూర్ మున్సిపాలిటీలో అభివృద్ధి పరుగులు...

# వివిధ కాలనీలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### ఎమ్మెల్యే జిఎంఆర్, మున్సిపల్ చైర్ పర్సన్ సుమలత



**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 22 :** ఇస్నాపూర్ మున్సిపాలిటీ ప్రజలు ఎంతో నమ్మకంతో బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టారని.. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి కాలనీలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.శుక్రవారం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని పాశమైలారం, ఇస్నాపూర్, చిట్కుల్ వార్డులలో అంతర్గత మురుగునీటి కాలువలు, సిసి రోడ్ల నిర్మాణ పనులకు పాలకవర్గం సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డు శరవేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పారిశ్రామికవాడగా ఉండడంతో పెద్ద ఎత్తున ప్రజలు ఉపాధి పొందుతూ ఇక్కడే స్థిర నివాసం ఏర్పరచుకుంటున్నారని పేర్కొన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ప్రభుత్వ సహకారం.. పరిశ్రమల సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుమలత, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు, కౌన్సిలర్ పాండు, మాజీ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు మమత, వెంకటేష్, ఆంజనేయులు, రాహుల్ రెడ్డి, ఈశ్వరమ్మ, కిషోర్ రెడ్డి, మంజుల, సంధ్య నవీన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, లత, అరుణ్, రాజు, కో ఆప్షన్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, నిజాముద్దీన్ బాబా, సోనియా రాజు, ఆసియా బేగం తదితరులు పాల్గొన్నారు



# జిల్లా స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

### సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే22, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** భువనగిరి కలెక్టర్ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి సమావేశాన్ని ఘనంగా ప్రారంభించారు. అనంతరం జిల్లా అధికారులతో కలిసి ప్రజా పాలన కార్యక్రమాల అమలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా రైతులకు సంబంధించిన సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ పంటను సకాలంలో విక్రయించుకునేలా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సదుపాయాలు కల్పించాలని తెలిపారు. అలాగే గ్రామ సర్పంచులు గ్రామ స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులైన లబ్ధిదారులకు పథకాలు చేరేలా కృషి చేయాలని కోరారు. గ్రామాభివృద్ధిలో స్థానిక ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించేందుకు అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధుల, గ్రామ సర్పంచులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గీతంలో వినూత్న మార్గదర్శన కార్యక్రమం

### విద్యార్థుల సాధికారతే లక్ష్యంగా ప్రారంభించిన టీఎంసీజీ డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ

**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 22 :** అర్థవంతమైన మార్గదర్శనం, సలహాల ద్వారా విద్యార్థులకు సాధికారత కల్పించే లక్ష్యంతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఒక వినూత్న విద్యార్థి మార్గదర్శన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గీతం వృత్తిపరమైన సలహాల కేంద్రంలోని శిక్షణ, మార్గదర్శకత్వం, వృత్తిపరమైన సలహాలు (టీఎంసీజీ) డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ దీనికోసం ఓ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. విద్యార్థులు తమ విద్య, వృత్తి, వ్యక్తిగత అభివృద్ధికి సంబంధించిన ఆందోళనలను పరిష్కరించుకోవడంలో సహాయ పడటానికి 'టాక్ టైమ్' పేరుతో ఒక ప్రత్యేకమైన ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా, డాక్టర్ మాథ్యూ 2026 మే 11 నుంచి డిసెంబరు 31 మధ్య కాలంలో, ప్రతిరోజూ సాయంత్రం 4.00 నుంచి 5.30 గంటల వరకు సమయాన్ని కేటాయిస్తున్నారు. ఈ సమయంలో విద్యార్థులకు 15 నిమిషాల చొప్పున వ్యక్తిగత సంభాషణకు (నేరుగా మాట్లాడటం) ఆమె అవకాశం కల్పిస్తున్నారు. శని, ఆదివారాలు మినహా, మిగిలిన అన్ని పనిదినాలలో ఈ సెషన్లు అందుబాటులో ఉంటున్నాయి.నైపుణ్యాభివృద్ధి-పరిశ్రమ సంసిద్ధత, వృత్తి మార్గదర్శనం-మార్గాలు, మార్గదర్శకత్వం-వృత్తిపరమైన అభివృద్ధి, అభిప్రాయాలు - ఆందోళనలకు సంబంధించిన విషయాలను చర్చించడానికి విద్యార్థులకు సౌకర్యవంతమైన, బహిరంగ వేదికను అందించేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ కార్యక్రమం విద్యార్థులను తమ ఆలోచనలను స్వేచ్ఛగా వ్యక్తపరచడానికి, సందేహాలను నివృత్తి చేసుకోవడానికి మార్గనిర్దేశం కోరడానికి, సహాయక వాతావరణంలో నిర్మాణాత్మక సలహాలను పొందడాన్ని ప్రోత్సహిస్తోంది.ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశాన్ని డాక్టర్ రోజీనా మాథ్యూ వివరిస్తూ, విద్యార్థులు తమ ఆలోచనలను బహిరంగంగా పంచుకోవడానికి, ముఖ్యమైన నిర్ణయాలపై స్పష్టత పొందడానికి, వ్యక్తపరచడానికి సంకోచించిన ఆలోచనలను చర్చించడానికి, వారి విద్యా, వృత్తిపరమైన ఎదుగుదలను ప్రభావితం చేసే సవాళ్లపై కొత్త దృక్కోణాలను పొందడానికి వీలుగా నిజమైన, అర్థవంతమైన సంభాషణలను సృష్టించడం ఈ టాక్ టైమ్ కార్యక్రమ ఉద్దేశ్యమని చెప్పారు.స్లాట్ల సంఖ్య పరిమితంగా ఉన్నందున, విద్యార్థులు తమ వంతుగా సమయాన్ని పొందేటప్పుడు స్పష్టమైన చర్చాంశాలతో సిద్ధంగా రావాలని, అవకాశాన్ని బాధ్యతాయుతంగా ఉపయోగించుకోవాలని, సార్థకమైన సంభాషణను చేయాలని ఆమె స్పష్టీకరించారు.విద్యార్థులతో తాను పంచుకున్న క్యూఆర్ కోడ్ లేదా వెబ్ లింక్ ద్వారా అపాయింట్ మెంట్లను రిజర్వు చేసుకోవాలని డాక్టర్ రోజీనా సూచించారు.




# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం : జిల్లా కలెక్టర్

హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 22, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:
కుమురం భీం అసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి సమావేశం జరిగింది. అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్ (స్థానిక సంస్థలు), ఎం. డేవిడ్ (రెవెన్యూ), జిల్లా గ్రంథాలయ చైర్మన్ అనిల్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు, అసిఫాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకాష్, రాజస్వ మండలాధికారి లోకేశ్వరరావు సమావేశంలో పాల్గొన్నారు. జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్ స్పష్టం చేశారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి, గృహజ్యోతి, ధాన్యానికి క్వింటాలుకు ?500 బోనస్, చేయూత పెన్షన్, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, వడ్డీలేని రుణాలు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ చీరలు వంటి పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. వచ్చే నెలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అల్పాహారం, కుటుంబ జీవిత బీమా, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, దివ్యాంగ విద్యార్థులకు వాహన సౌకర్యం, సేంద్రియ వ్యవసాయం, ఆయిల్ పామ్ సాగు వంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. సర్పంచులు, అధికారులు సమన్వయంతో పనిచేసి పేదలకు పథకాలు చేరేలా చూడాలని సూచించారు. సమావేశంలో వ్యవసాయం, ఉద్యానవనం, గృహనిర్మాణం, విద్యుత్, గ్రామీణాభివృద్ధి, పౌర సరఫరాల శాఖల అధికారులు తమ శాఖల కార్యక్రమాలను వివరించారు. జిల్లా అధికారులు, సర్పంచులు, కౌన్సిలర్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# ప్రజలకు ప్రభుత్వాన్ని చేరువ చేసేందుకే ప్రగతి ప్రణాళిక

### అంకితభావంతో పనిచేస్తేనే గ్రామాలు, పట్టణాల అభివృద్ధి
### కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 22, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రజలకు ప్రభుత్వాన్ని మరింత చేరువ చేసే గొప్ప కార్యక్రమమని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఈ కార్యాచరణలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్బులో జిల్లా స్థాయి సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఏ ప్రభుత్వం అయినా తమ విధానాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలంటే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అంకితభావంతో పని చేస్తేనే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ప్రతి శాఖ తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని చెప్పారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. దీనివల్ల వివిధ శాఖల, ప్రజా ప్రతినిధుల పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలపై స్పష్టమైన అవగాహన ఏర్పడిందన్నారు. జూన్ 12న నిర్వహించనున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక ముగింపు ఉత్సవాలను జిల్లావ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. తొలుత వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన, సంక్షేమ, అభివృద్ధి ప్రదర్శన స్టాల్స్‌ను పరిశీలించి, క్షేత్రస్థాయిలో చేపడుతున్న కార్యక్రమాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల జిల్లా అధికారులు తమ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి నివేదికలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, నాయకులు సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, సిపిఐ పక్ష కార్పొరేటర్లు, సర్పంచులు పాల్గొన్నారు.



### ఆర్థిక సంక్షోభం.. 1991లో భారత్‌ను
# రక్షించిన బంగారం! ఇంట్రెస్టింగ్ స్టోరీ

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 22, సెంట్రల్ బ్యూరో:** 1991 జూలైలో భారతదేశం ఎదుర్కొన్న ఆర్థిక సంక్షోభం దేశ చరిత్రలోనే అత్యంత క్లిష్ట ఘట్టంగా నిలిచింది. విదేశీ మారక నిల్వలు కేవలం వారం రోజుల దిగుమతులకు సరిపడే స్థాయికి పడిపోవడంతో =దీ× అత్యవసర నిర్ణయం తీసుకుంది. అప్పటి గవర్నర్ ఎస్.వెంకిటరమణన్ నేతృత్వంలో దాదాపు 47 టన్నుల బంగారాన్ని విదేశాలకు తాకట్టు పెట్టి 405 మిలియన్ డాలర్ల విదేశీ రుణాన్ని సమీకరించారు. ఈ బంగారాన్ని ముంబై శాంతాక్రూజ్ విమానాశ్రయం నుంచి అత్యంత రహస్యంగా విమానాల ద్వారా యూకేకు తరలించారు.ఆ సమయంలో దేశంలో తీవ్ర రాజకీయ అస్థిరత నెలకొంది. చంద్రశేఖర్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఈ ఆపరేషన్‌కు ఆమోదం తెలిపింది. తర్వాత అధికారంలోకి వచ్చిన పీవీ నరసింహారావు ప్రభుత్వం ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్ తీసుకున్న సరళీకరణ నిర్ణయాలు భారత ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశ చూపించాయి. 1991 సంక్షోభానికి ప్రధాన కారణాల్లో గల్ఫ్ యుద్ధం, పెరిగిన చమురు ధరలు, విదేశీ మారక ద్రవ్య కొరత ఉన్నాయి. అప్పట్లో విదేశీ రుణదాతలు విశ్వాసం కోల్పోవడంతో, దేశం డిఫాల్ట్ అంచుకు చేరుకుంది. దీంతో ప్రభుత్వం ముందుగా 20 టన్నుల జప్తు చేసిన బంగారాన్ని స్వాప్ ఒప్పందం ద్వారా ఉపయోగించి 215 మిలియన్ డాలర్లు సమీకరించింది. అనంతరం ఆర్‌బిఐ తన సొంత బంగారు నిల్వలను తాకట్టు పెట్టింది.ఆపరేషన్ అత్యంత గోప్యంగా జరిగింది.




ఆర్‌బిఐ బులియన్ వ్యాన్‌ల ద్వారా బంగారాన్ని ఖజానాల నుంచి విమానాశ్రయానికి తరలించి, భారీ భద్రత మధ్య కార్గో విమానాల్లో లోడ్ చేశారు. ఈ వ్యవహారం బయటపడిన తర్వాత దేశవ్యాప్తంగా తీవ్ర చర్చ జరిగింది. చాలా మంది దీనిని ఆర్థిక సంక్షోభంతో పాటు జాతీయ అవమానంగా కూడా భావించారు. అయితే ఈ చర్య భారతదేశాన్ని రుణ ఎగవేత నుంచి కాపాడింది. అదే సమయంలో ఆర్థిక సంస్కరణలకు మార్గం సుగమం చేసింది. ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారిపోయింది. మార్చి 2026 నాటికి =దీ× వద్ద సుమారు 880 టన్నుల బంగారు నిల్వలు ఉన్నాయి. అందులో అధిక భాగం దేశీయంగానే నిల్వ చేయబడుతోంది.ఇటీవల నరేంద్ర మోదీ కూడా విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేయాలనే ఉద్దేశంతో అవసరం లేని బంగారం కొనుగోళ్లను తగ్గించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మధ్యప్రాచ్య ఉద్రిక్తతలు, పెరిగిన చమురు ధరల నేపథ్యంలో బంగారం దిగుమతులు దేశ విదేశీ మారక నిల్వలపై ఒత్తిడిని పెంచుతున్నాయని కేంద్రం భావిస్తోంది.

# యువత నమ్మకానికి కాంగ్రెస్ ముద్ర

### ములకలపల్లి యూత్ కాంగ్రెస్ బాధ్యతలు చేపట్టిన రావుల గంగరాజు



**హైదరాబాద్ పల్స్, మే 22, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి కొత్త ఉత్సాహం నెలకొంది. గ్రామానికి చెందిన యువ నాయకుడు రావుల గంగరాజు యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పార్టీ శ్రేణుల్లో ఆనందాన్ని నింపింది. శుక్రవారం జరిగిన గ్రామ కాంగ్రెస్ సమావేశంలో నాయకులు, కార్యకర్తలు సమిష్టి నిర్ణయంతో ఆయనను అధ్యక్షుడిగా ఎంపిక చేశారు.
గ్రామస్థాయిలో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ యువతకు దగ్గరైన నాయకుడిగా గుర్తింపు పొందిన గంగరాజుకు ఈ బాధ్యతలు అప్పగించడం పట్ల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. యువశక్తిని కాంగ్రెస్ పార్టీ వైపు మరింతగా తీసుకువచ్చి గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని గంగరాజు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికీ చేరవేస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతానన్నారు. గ్రామ అభివృద్ధి, యువత ఉపాధి, సామాజిక సేవ కార్యక్రమాల్లో ముందుండి పనిచేస్తానని తెలిపారు. గ్రామ యువతకు రాజకీయ అవగాహన కల్పించి వారిని ప్రజాసేవ వైపు నడిపించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. అలాగే తనపై నమ్మకం ఉంచి ఈ అవకాశాన్ని కల్పించిన గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ డీఎస్ కళావతి జగదీష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్, నాయకులు కాసం శేఖర్, ఆంగోత్ వెంకన్నతో పాటు మండల కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ ఆశయాలకు అనుగుణంగా కష్టపడి పనిచేసి నాయకత్వానికి మంచి పేరు తీసుకువస్తానని గంగరాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన అధ్యక్షుడికి అభినందనలు తెలిపారు.

# పాకిస్థాన్ కు కోలుకోలేని దెబ్బ.. కాశ్మీర్ లో రెండు ప్రాజెక్టులతో భారత్ నయా ప్లాన్..



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 22, సెంట్రల్ బ్యూరో:** జమ్మూ కాశ్మీర్ అనంత్ నాగ్ జిల్లాలోని పహల్గామ్ లోయలో ఏప్రిల్ 22న ఉగ్రవాదులు జరిపిన మారణ హోమంలో 26 మంది అమాయక టూరిస్టులు ప్రాణాలు కోల్పోయారు. అయితే ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ ఈ ఘటన వెనకున్నట్లు తేలడంతో పాకిస్థాన్ పై భారత్ ఆపరేషన్ సింధూర్ చేపట్టిన విషయం తెలిసిందే. పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ లోని 9 కీలక ఉగ్ర స్థావరాలపై దాడులు చేసి వాటిని ధ్వంసం చేసింది. వందలాది మంది ఉగ్రవాదులను ఏరివేసింది. అంతేకాక పాకిస్థాన్ పై ఆర్థిక, దౌత్య పరమైన అలాగే వ్యూహాత్మక ఆంక్షలను భారత్ విధించింది.అందులో ముఖ్యంగా సింధూ జలాల ఒప్పందం నిలిపివేత ఒకటి. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్- పాకిస్థాన్ తో ఉన్న 1960 నాటి సింధు జలాల ఒప్పందాన్ని భారత్ తాత్కాలికంగా నిలిపివేసింది. పాకిస్థాన్ లో ఉగ్రవాదం పూర్తిగా అణిచివేసేంత వరకూ ఈ ఒప్పందాన్ని పునరుద్ధరించలేమని భారత్ స్పష్టం చేసింది. ఈ క్రమంలో పశ్చిమ నదులపై ముఖ్యంగా చీనాబ్ నదిపై హక్కులను పూర్తిగా వినియోగించుకోవడానికి భారత్ ఈ భారీ ప్రాజెక్ట్ లను వేగవంతం చేసింది.కేంద్ర ప్రభుత్వం జమ్మూ కాశ్మీర్ లోని చీనాబ్ నదిపై సుమారు రూ. 3,200 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన దుల్హస్తీ స్టేజ్ 2 జలవిద్యుత్ ప్రాజెక్ట్ కు పర్యావరణ అనుమతులు లభించాయి. ఇది గతంలో ఉన్న 390 మెగావాట్ల దుల్హస్తీ స్టేజ్ 1 ప్రాజెక్ట్ కు పొడిగింపుగా ఉంది. అలాగే చీనాబ్ నదిపై అత్యంత కీలకమైన, దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న 1,856 మెగావాట్ల సవాల్ కోట్ ప్రాజెక్ట్ పనులకు కేంద్రం వేగవంతం చేసింది. ఈ మేరకు నేషనల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ ఈ డ్యామ్, టన్నెల్స్ నిర్మాణానికి అంతర్జాతీయ టెండర్లను ఆహ్వానించింది. ఈ మొత్తం ప్రాజెక్ట్ వ్యయం సుమారు రూ. 22, 700 కోట్లు ఉంటుందని అంచనా..ఇక ప్రస్తుతం సింధూ నది జలాలా ఒప్పందం నిలిపివేత నేపథ్యంలో దశాబ్దాలుగా పాకిస్థాన్ అభ్యంతరాల వల్ల ఆగిపోయిన సవాల్ కోట్, పాకల్ దుల్, రాతల్, కిరు వంటి మెగా ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసి జమ్మూ కాశ్మీర్ ఇంధన అవసరాలను తీర్చాలని భారత్ నిర్ణయం తీసుకుంది.


# విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ తో యూకలిప్టస్ తోటకు మంటలు

### పోలీస్ సిబ్బంది చొరవతో భారీగా తప్పిన నష్టం.....



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే22, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం నమిల గ్రామానికి చెందిన రైతు మహేందర్ రెడ్డి కి సంబంధించిన యూకలిప్టస్ తోటకు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల శుక్రవారం మంటలు వ్యాప్తి చెందాయి. అదే సమయంలో ఎస్ఐ లింగారెడ్డి ఆదేశాలతో పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు భానోత్ రాజు నాయక్, సుదర్శన్ లు సంఘటన స్థలం వద్దకు వెళ్లి సమీప రైతులతో కలసి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. నమిల గ్రామపంచాయతీ నీళ్ల ట్యాంకర్ ను తెప్పించి మంటలు ఆర్పారు. అనంతరం వచ్చిన ఫైర్ ఇంజన్ తో పూర్తిగా మంటలు అదుపులోకి వచ్చాయి. దీంతో భారీగా నష్టం వాటిల్లకుండా పోలీసులు కృషి చేశారు. సకాలంలో పోలీస్ సిబ్బంది స్పందించి శ్రమించడంతో చేతికొచ్చిన యూకలిప్టస్ తోటకు భారీగా నష్టం జరగలేదు.

# లోన్ రికవరీ పేరుతో వేధింపులు.. కీలక ఆదేశాలు జారీ చేసిన ఆర్బీఐ




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 22, సెంట్రల్ డెస్క్:** లోన్ రికవరీ పేరుతో జరుగుతున్న వేధింపులకు అడ్డుకట్ట వేసేలా ఆర్బీఐ కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. రికవరీ ఏజెంట్ల తప్పిదాల వల్ల కస్టమర్ నష్టపోతే బ్యాంకే పరిహారం చెల్లించాలని స్పష్టం చేసింది. ఇకపై ఎవరినైనా రికవరీ ఏజెంట్లుగా నియమించడానికి వీల్లేదని తెలిపింది. ఏజెంట్ గా నియమించాలంటే ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ లేదా గుర్తింపు పొందిన సంస్థల సర్టిఫికేట్ ఉండాలని స్పష్టం చేసింది. రికవరీ ఏజెంట్ల పూర్తి వివరాలు బ్యాంకుల వెబ్‌సైట్, యాప్స్‌లో ముందుగానే అందుబాటులో ఉండాలని పేర్కొంది. కస్టమర్ ఇంటికి మొదటిసారి వెళ్లే ముందు కనీసం ఒక రోజు ముందే సమాచారం ఇవ్వాలని స్పష్టం చేసింది.ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 7 గంటల మధ్య మాత్రమే కస్టమర్లను సంప్రదించాలని ఆదేశించింది. రికవరీ ఏజెంట్లు సభ్యతగా, మర్యాదగా మాట్లాడాలని స్పష్టం చేసింది. అసభ్య పదజాలం, బెదిరింపులు, పదే పదే కాల్స్ చేసి వేధించడం పూర్తిగా నిషేధమని తెలిపింది. కస్టమర్ల బంధువులు, సహోద్యోగులను సైతం ఇబ్బంది పెట్టకూడదని ఆదేశించింది. వ్యక్తిగత వివరాలు, ఆడియో/వీడియో రికార్డింగులను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం నిషేధం అని తెలిపింది. కస్టమర్ మొబైల్‌లోని కాంటాక్ట్స్, ఫోటోలు వంటి డేటాను యాక్సెస్ చేయడం లేదా స్టోర్ చేయడంపైనా నిషేధం విధించింది. లోన్ రికవరీ కోసం మొబైల్ ఫోన్ ఫీచర్లను బ్లాక్ చేసే టెక్నాలజీ వినియోగించకూడదని ఆదేశించింది.మొబైల్ కొనుగోలు లోన్ అయితే గడువు ముగిసి 90 రోజులు దాటిన తర్వాత మాత్రమే ముందస్తు నోటీసుతో ఫోన్ లాక్ చేయాలని తెలిపింది. నిబంధనలకు విరుద్ధంగా ఫోన్ సర్వీసులు నిలిపితే ప్రతి గంటకు రూ.250 చొప్పున కస్టమర్‌కు పరిహారం చెల్లించాల్సిందేనని స్పష్టం చేసింది. రికవరీ కోసం చేసే ప్రతి కాల్ సమయం, నంబర్, సంభాషణను బ్యాంకులు రికార్డ్ చేయాలని పేర్కొంది. కాల్ రికార్డులను కనీసం 6 నెలలు భద్రపరచాలని, కోర్టు కేసులు ఉంటే కేసు పూర్తయ్యే వరకు డేటా స్టోర్ చేయాలని చెప్పింది. కొత్త రూల్స్‌తో రుణగ్రహీతల గౌరవం, వ్యక్తిగత స్వేచ్ఛకు పూర్తి రక్షణ కల్పిస్తున్నామని ఆర్బీఐ వెల్లడించింది. ప్రజాభిప్రాయ సేకరణ తర్వాత అక్టోబర్ 1, 2026 నుంచి కొత్త రూల్స్ అమలులోకి వస్తాయని స్పష్టం చేసింది.

# ఏపీ సమాచార కమిషన్ సంచలన తీర్పు.. ఆర్‌టీఐ చట్టం పరిధిలోకి మతపరమైన సంస్థలు..




అమరావతి, మే 22: ఆంధ్రప్రదేశ్ సమాచార కమిషన్ చరిత్రాత్మక తీర్పును వెలువరించింది. రాష్ట్రంలోని దేవాలయాలు, వఖ్ఫ్ సంస్థలు, మసీదులు, చర్చిలు వంటి మతపరమైన సంస్థలు సమాచార హక్కు చట్టం-2005 పరిధిలోకి వస్తాయని స్పష్టం చేసింది. ప్రభుత్వ నియంత్రణ, పర్యవేక్షణ, ఆర్థిక సహాయం పొందుతున్న ఈ సంస్థలు చట్టప్రకారం కోరిన సమాచారాన్ని దరఖాస్తుదారులకు అందించడానికి కట్టుబడి ఉండాలని కమిషన్ అంది. ఈ మేరకు చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ వజ్జా శ్రీనివాసరావు నేతృత్వంలోని బెంచ్ కీలక ఆదేశాలు జారీ చేసింది.కాగా, విశాఖపట్నంకు చెందిన సమాజసేవకుడు కె.ఎస్.ఎన్. పట్నాయక్ బురుజుపేటలోని కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానానికి సంబంధించి 2012లో నిర్వహించిన ఉత్సవాల వివరాలను కోరుతూ ఆర్‌టీఐ చట్టం కింద దరఖాస్తు చేశాడు. దేవాలయాలు సమాచార హక్కు చట్టం పరిధిలోకి రావంటూ గతంలో హైకోర్టు ఇచ్చిన ఒక తీర్పును ఉటంకిస్తూ ఆలయ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ (ౌ్రxూ) సమాచారం ఇచ్చేందుకు నిరాకరించాడు. దీనిపై రాష్ట్ర సమాచార కమిషన్‌ను పట్నాయక్ తాజాగా విచారణ జరిపారు. విచారణ అనంతరం తీర్పును వెలువరించారు.

విలేకరులు కావలెను
హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక
"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్
- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413
www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad

## జిల్లాను రోల్ మోడల్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు

# సమిష్టిగా కృషి చేయాలి : జిల్లా కలెక్టర్ అంకిత్

**అధికారుల - ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే ప్రజా పాలన విజయవంతం**

**కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు**

**అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు అందాలి : పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు**

**ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాలి : ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 22, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శు క్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం క్లబ్‌లో జిల్లా స్థాయి సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షత వహించగా, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర, భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన, సంక్షేమ, అభివృద్ధి ప్రదర్శన స్టాల్స్‌ను పరిశీలించారు. ఆయా శాఖలు అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, క్షేత్రస్థాయిలో చేపడుతున్న కార్యక్రమాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వివిధ శాఖల జిల్లా అధికారులు తమ శాఖల ద్వారా అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి నివేదికలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో చేపట్టిన కార్యక్రమాలు, ప్రత్యేక డ్రైవ్‌లు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు, అవగాహన సదస్సులు, ప్రజా సమస్యల పరిష్కార చర్యలపై సమగ్రంగా వివరించారు.జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు పారదర్శక పాలన అందించాలనే లక్ష్యంతో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. కార్యక్రమం ప్రారంభ దశలో జిల్లాలోని సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామాలు, వార్డుల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు, సంక్షేమ వారోత్సవాలు, ఆరోగ్య శిబిరాలు విస్తృత స్థాయిలో చేపట్టినట్లు తెలిపారు. గ్రామపంచాయతీలు, మండలాలు, మున్సిపాలిటీల స్థాయిలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేస్తున్నాయని అన్నారు . అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సమిష్టిగా పని చేస్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను రోల్ మోడల్ జిల్లాగా తీర్చిదిద్దవచ్చన్నారు. ప్రతి శాఖ బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయాలని సూచించారు.కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రజలకు ప్రభుత్వాన్ని మరింత చేరువ చేసే గొప్ప కార్యక్రమమన్నారు. ఏ ప్రభుత్వం అయినా తమ విధానాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలంటే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అంకితభావంతో పని చేస్తే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు .ప్రతి శాఖ తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా వివిధ శాఖల, ప్రజా ప్రతినిధుల పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలపై స్పష్టమైన అవగాహన ఏర్పడిందన్నారు. జూన్ 12న నిర్వహించనున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక ముగింపు ఉత్సవాలను జిల్లావ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించాలని సూచించారు.పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. మహాలక్ష్మి పథకం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలను ప్రజలకు సమర్థవంతంగా అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడమే ప్రధాన లక్ష్యమన్నారు.జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా నిరంతర పర్యవేక్షణతో పని చేయాలని సూచించారు. రాష్ట్రంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను ఆదర్శ జిల్లాగా నిలిపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. అయితే ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలు ప్రజలకు మరింత చేరువ అవుతున్నాయని అన్నారు .దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని విధంగా తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పలు పథకాలు అమలు చేస్తోందన్నారు. ఈ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా పని చేయాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూలి ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా చేపట్టిన కార్యక్రమాలు గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నాయని అన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 65 డివిజన్లలో పారిశుద్ధ్య కార్యక్రమాలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. గిరిజన జిల్లా అభివృద్ధిలో అన్ని శాఖల భాగస్వామ్యం అవసరమని, శాఖల సమన్వయంతోనే ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందన్నారు.అనంతరం సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సర్పంచులు, వార్డు మెంబర్లు, ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈద్ పండుగలో గోవధ భాగం కాదు..

## కలకత్తా హైకోర్టు సంచలన తీర్పు




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 22, కలకత్తా:** పశ్చిమ బెంగాల్ లో నూతనంగా కొలువుదీరిన బీజేపీ ప్రభుత్వం పశుగ్రాస నియంత్రణ, వధపై విధించిన ఆంక్షలకు కలకత్తా హైకోర్టు చట్టబద్ధమైన గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాబోయే బక్రీద్ పండుగకు ముందు రాష్ట్ర ప్రభుత్వం మే 13న జారీ చేసిన వివాదాస్పద నోటిఫికేషన్‌ను ఉన్నత న్యాయస్థానం సమర్థించింది. అంతేకాకుండా, ఇస్లాం మతాచారాల ప్రకారం ఈద్ పండుగలో గోవధ అనేది ఒక ముఖ్యమైన భాగం కాదనే విషయాన్ని స్పష్టం చేయాలని కోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

హైకోర్టును ఆశ్రయించిన టీఎంసీ..

పశ్చిమ బెంగాల్ యానిమల్ స్లాటర్ కంట్రోల్ యాక్ట్, 1950 కింద సీఎం సువేందు అధికారి సర్కార్ జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ టీఎంసీ ఎమ్మెల్యే అక్రుజ్జమాన్ కలకత్తా హైకోర్టులో పిటిషన్ దాఖల చేశారు. ఈ పిటిషనర్ తరఫున టీఎంసీ ఎంపీ మహువా మోయిత్రా కోర్టులో వాదనలు వినిపించారు. ఈ ఆంక్షల వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, పశువుల పెంపకందారులు ఆర్థికంగా నష్టపోతారని ఆమె వాదించారు. ఈ క్రమంలోనే చీఫ్ జస్టిస్ సుజోయ్ పాల్, జస్టిస్ పార్థసారథి సేన్‌లతో కూడిన డివిజన్ బెంచ్ వారి పిటిషన్లను తోసిపుచ్చింది. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన 'మొహమ్మద్ హనీఫ్ ఖురేషి వర్సెస్ బీహార్ ప్రభుత్వం' కేసు తీర్పును గుర్తు చేస్తూ.. బక్రీద్ పండుగ సందర్భంగా గోవధ చేయడం అనేది ఇస్లాంలో ఖచ్చితమైన మతపరమైన నిబంధన ఏమీ కాదని హైకోర్టు స్పష్టం చేసింది. అలాగే బహిరంగ ప్రదేశాల్లో పశువుల వధను పూర్తిగా నిషేధిస్తున్నట్లుగా తెలిపింది.తాజా ఉత్తర్వుల ప్రకారం 14 ఏళ్లు పైబడిన, శాశ్వతంగా అంగవైకల్యం, తీవ్ర వ్యాధులకు గురైన పశువులను మాత్రమే, అది కూడా మున్సిపల్ అధికారులు, ప్రభుత్వ వెటర్నరీ డాక్టర్ జారీ చేసే ఫిట్‌నెస్ సర్టిఫికేట్ ఉంటేనే వధించడానికి అనుమతి ఉంటుంది. ఒకవేళ ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే 6 నెలల జైలు శిక్ష, రూ.1,000 జరిమానా విధించనున్నారు.

## పేరెంట్స్ ఐఏఎస్‌లు అయితే..

# వారి పిల్లలకు రిజర్వేషన్లు ఎందుకు?: సుప్రీంకోర్టు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 22, సెంట్రల్ డెస్క్:** వెనుకబడిన కులాల్లో ఉన్నప్పటికీ.. ఆర్థికంగా, ఎడ్యుకేషన్ పరంగా, వృత్తిపరంగా ఉన్నతస్థానాల్లో ఉన్న కుటుంబాల్లో పుట్టిన పిల్లలకు కూడా రిజర్వేషన్ ప్రయోజనాలను అందించడంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కోటాల ద్వారా సామాజికంగా ఉన్నతస్థాయికి చేరుకున్న కుటుంబాలు ఇకనైనా రిజర్వేషన్ల నుంచి బయటకు రావాలని కోర్టు సూచించింది. వెనుకబడిన తరగతుల్లో ఉన్న ధనవంతులు రిజర్వేషన్ ప్రయోజనాలను పొందుతుండటంపై (క్రీమీ లేయర్) దాఖలైన పిటిషన్ ను శుక్రవారం జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ లతో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా... పేరెంట్స్ ఐఏఎస్ అధికారులుగా ఉన్నప్పుడు.. వారి పిల్లలకు రిజర్వేషన్లు ఎందుకు? అని ధర్మాసనం ప్రశ్నించింది. పేరెంట్స్ ఐఏఎస్ ఆఫీసర్లంటే.. ఇద్దరూ ప్రభుత్వ సర్వీసుల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నవారే. వారికి సమాజంలో పురోగతి, అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోంది. విద్యా, ఆర్థిక సాధికారతతో సామాజిక పురోగతి సాధ్యమవుతుందని, ఆ తర్వాత కూడా వారి పిల్లలకు రిజర్వేషన్లు కోరుకుంటే, మనం ఈ వ్యవస్థ నుండి ఎప్పటికీ బయటపడలేమని, ఇది తీవ్రంగా ఆలోచించాల్సిన విషయమని ధర్మాసనం అభిప్రాయపడింది. ఈ విచారణలో పిటిషనర్ల తరఫు న్యాయవాది శశాంక్ రత్నూ వాదనలు వినిపిస్తూ.. సదరు వ్యక్తులను వారి జీతం ఆధారంగా కాకుండా వారి హోదా (స్టేటస్) ఆధారంగా మినహాయించారని, దీనిపై లోతైన పరిశీలన అవసరమని కోరారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల కేటగిరీకి, క్రీమీ లేయర్‌కు మధ్య స్పష్టమైన వ్యత్యాసం ఉండాలన్నారు. దీనికి జస్టిస్ నాగరత్న స్పందిస్తూ.. కేటగిరీలో సామాజిక వెనుకబాటుతనం ఉండదని, కేవలం ఆర్థిక వెనుకబాటుతనం మాత్రమే ఉంటుందని స్పష్టం చేశారు. అయితే.. క్రీమీ లేయర్ ప్రమాణాలు కంటే చాలా సరళంగా ఉండాలని, లేకపోతే రెండింటికీ తేడా ఉండదని న్యాయవాది వాదించారు. దీనిపై న్యాయమూర్తి స్పందిస్తూ, వ్యవస్థలో కొంత సమతుల్యత ఉండాలని, రిజర్వేషన్ల ప్రయోజనాన్ని పొంది తల్లిదండ్రులు ఒక ఉన్నత స్థాయికి చేరుకున్నాక పరిస్థితులు మారుతాయని పేర్కొన్నారు.ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం సుప్రీంకోర్టు సంబంధిత పక్షాలకు నోటీసులు జారీ చేస్తూ తదుపరి సమాధానాలను కోరింది. వెనుకబడిన తరగతులలోని క్రీమీ లేయర్‌కు రిజర్వేషన్ ప్రయోజనాలపై దాఖలైన పిటిషన్లను పరిశీలిస్తున్న న్యాయస్థానం.. కుల ఆధారిత సామాజిక వెనుకబాటుతనాన్ని ఆర్థిక హోదా అధిగమించగలదా అనే అంశాన్ని తిరిగి సమీక్షిస్తోంది. 1992 నాటి చారిత్రాత్మక 'ఇంద్ర సాహ్నీ' (మండల్ కేసు) తీర్పులో సుప్రీంకోర్టు ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లను సమర్థిస్తూనే, వారిలోని 'క్రీమీ లేయర్' వర్గాలను కోటాల నుండి మినహాయించాలని స్పష్టం చేసింది. ప్రస్తుత నిబంధనల ప్రకారం రూ.8 లక్షల కంటే ఎక్కువ వార్షిక ఆదాయం ఉన్న ఓబీసీ కుటుంబాలను క్రీమీ లేయర్‌గా పరిగణిస్తారు. అలాగే ఉన్నత రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు, సీనియర్ బ్యూరోక్రాట్లు, మిలిటరీ ఉన్నతాధికారుల పిల్లలకు ఆదాయంతో సంబంధం లేకుండా మినహాయింపు వర్తిస్తుంది. కాగా, తల్లిదండ్రుల ఉద్యోగ హోదా, కేటగిరీని కూడా పరిగణనలోకి తీసుకోవాలని, కేవలం ఆదాయమే క్రీమీ లేయర్ మినహాయింపుకు ఏకైక ప్రమాణం కాబోదని ఈ ఏడాది మార్చిలో సుప్రీంకోర్టు ఒక కీలక తీర్పులో స్పష్టం చేయడం గమనార్హం.

# సౌదీ, అమెరికాలను మించి.. భారత్‌కు కొత్తగా ఆయిల్ ఇస్తున్న దేశం ఇదే!

**భారత్‌కు మూడో పెద్ద ఆయిల్ సరఫరాదారుగా వెనిజువెలా**
**రోజుకు 4.17 లక్షల బ్యారెళ్ల సరఫరా**
**చౌక ధరకే దొరుకుతుండటంతో భారత రిఫైనరీల మొగ్గు**
**పశ్చిమాసియా యుద్ధం వల్ల మారిన ఆయిల్ సమీకరణాలు**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 22, సెంట్రల్ బ్యూరో:** భారతదేశానికి అత్యధికంగా ముడి చమురు సరఫరా చేస్తున్న దేశాల జాబితాలో తాజాగా వెనిజువెలా చేరింది. ఎప్పుడూ ముందుండే సౌదీ అరేబియా, అమెరికా వంటి పెద్ద దేశాలను వెనక్కి నెట్టి మే నెలలో భారత్‌కు అత్యధికంగా ఆయిల్ సరఫరా చేసిన మూడో పెద్ద దేశంగా అవతరించింది. ఆ దేశం నుంచి రోజుకు 4.17 లక్షల బ్యారెళ్ల ఆయిల్ భారత్‌కు సరఫరా అవుతోంది. రష్యా, యూఏఈ మాత్రమే వెనిజువెలా కంటే ముందున్నాయి.

**వెనిజువెలా నుంచి ఎందుకు?**

వెనిజువెలా నుంచి భారత్ ఆయిల్ కొనడానికి ప్రధాన కారణం తక్కువ ధర. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా యుద్ధ వాతావరణం వల్ల ముడి చమురు ధరలు పెరిగిపోయాయి. ఇలాంటి సమయంలో వెనిజువెలా మిగతా దేశాల కంటే తక్కువ ధరకే ఆయిల్ ఆఫర్ చేస్తోంది. అక్కడి నుంచి వచ్చే ఆయిల్‌లో సల్ఫర్ ఎక్కువగా ఉంటుంది. దీన్ని గుజరాత్‌లోని రిలయన్స్ జామ్‌నగర్ వంటి అత్యాధునిక రిఫైనరీలు శుద్ధి చేయగలవు. అందుకే రిలయన్స్ సంస్థ దీన్ని భారీగా కొనుగోలు చేస్తోంది.



**ఇరాన్, ఇరాక్ సరఫరాలు ఎందుకు తగ్గాయి?**

పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం వల్ల హర్మూజ్ జలసంధి ద్వారా ఆయిల్ సరఫరా దెబ్బతింది. ఫిబ్రవరిలో ఇరాక్ నుంచి భారత్‌కు రోజుకు 9.69 లక్షల బ్యారెళ్ల ఆయిల్ వచ్చేది. మే నెలలో అది కేవలం 51 వేల బ్యారెళ్లకు పడిపోయింది. అటు అమెరికా నౌకాదళం ఇరాన్ పోర్టులను దిగ్బంధించడంతో ఇరాన్ నుంచి రావాల్సిన చమురు సరఫరా కూడా పూర్తిగా నిలిచిపోయింది. దీంతో భారత్ ప్రత్యామ్నాయాల వైపు చూడాల్సి వచ్చింది.

**వెనకబడ్డ సౌదీ అరేబియా**

ఇంతకుముందు వరకు భారత్‌కు సరఫరా చేయడంలో టాప్‌లో ఉండే సౌదీ అరేబియా మార్కెట్‌ను కోల్పోయింది. ఆ దేశ ఆయిల్ ధరలు ఎక్కువగా ఉండటంతో భారత కంపెనీలు వెనిజువెలా వైపు వెళ్లాయి. ఏప్రిల్‌లో సౌదీ నుంచి రోజుకు 6.70 లక్షల బ్యారెళ్లు వస్తే, మే నెలలో అది 3.40 లక్షల బ్యారెళ్లకు పడిపోయింది. ప్రస్తుతం మన దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం, రూపాయి విలువ తగ్గడం వంటి సవాళ్లు ఉన్నాయి. ఇలాంటి తరుణంలో చౌకగా దొరికే వెనిజువెలా ఆయిల్ భారత ఆర్థిక వ్యవస్థకు కొంత ఊరటనిచ్చే అంశం.

# పసిడి మోసాలు.. సరిహద్దు దోపిడీ.. 'కచ్చా' బిల్లుల గుట్టుమట్టు, ప్రభుత్వ ఖజానాకు భారీ గండి

**నకిలీ హాల్‌మార్క్ తంతు,నిలువునా మునుగుతున్న అమాయక కస్టమర్లు**
**ఆంధ్రా బాట పట్టిన కొనుగోలుదారులు, అశ్వారావుపేటలో కుదేలవుతున్న వ్యాపారం**
**అధికారుల నిర్లక్ష్యంపై 'నవతరం' గర్జన, రంగంలోకి దిగకపోతే పోరాటం తప్పదు**
**వినియోగదారులారా మేల్కొనండి,1915 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయండి**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మే 22, హైదరాబాద్ పల్స్ న్యూస్ :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సరిహద్దు నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో కొందరు బంగారు వ్యాపారుల అక్రమ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. నమ్మకమే పెట్టుబడిగా సాగే పవిత్రమైన పసిడి వ్యాపారాన్ని కొందరు కిలాడీ వ్యాపారులు అపహాస్యం పాలు చేస్తున్నారు. అమాయక కస్టమర్ల అవసరాన్ని ఆసరాగా చేసుకొని, చట్టబద్ధమైన నిబంధనలను తుంగలో తొక్కుతూ కోట్లలో పన్నుల ఎగవేతకు పాల్పడుతున్నారు. స్థానిక వ్యాపారుల నమ్మకద్రోహాన్ని భరించలేక, సరైన న్యాయం కోసం అశ్వారావుపేట మరియు చుట్టుపక్కల ప్రాంతాల కొనుగోలుదారులు పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లోని జంగారెడ్డిగూడెం, రాజమండ్రి, తాడేపల్లిగూడెం, ఏలూరు వంటి సుదూర ప్రాంతాల వైపు పరుగులు తీస్తుండటం ఇక్కడి పరిస్థితులకు అద్దం పడుతోంది.

**'కచ్చా' బిల్లుల మోసం:**

నిబంధనల ప్రకారం ఒక కస్టమర్ బంగారం కొనుగోలు చేస్తే సదరు దుకాణదారుడు కంప్యూటరైజ్డ్ జీఎస్టీ ఇన్వాయిస్ (పక్కా బిల్లు) ఇవ్వాలి. కానీ, అశ్వారావుపేటలోని మెజారిటీ దుకాణాల్లో ఈ పద్ధతి కానరావడం లేదు. కస్టమర్ బంగారం కొనగానే,ఒక తెల్ల కాగితం ముక్కపై చేత్తో బరువు, రేటు రాసి చేతిలో పెడుతున్నారు.ఇలా తెల్ల కాగితాలపై ఇచ్చే 'కచ్చా' బిల్లుల వెనుక పెద్ద స్కామ్ దాగి ఉంది. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రస్తుతం బంగారు ఆభరణాలపై 3% జి ఎస్ టి వసూలు చేయాలి. పక్కా బిల్లు ఇస్తే ఈ పన్ను ప్రభుత్వానికి చెల్లించాలి. కానీ, ఇక్కడి వ్యాపారులు కస్టమర్ల దగ్గర పన్ను మొత్తాన్ని ఏదో ఒక రూపంలో వసూలు చేస్తూ, ప్రభుత్వానికి మాత్రం పైసా కట్టకుండా సొంత ఖజానా నింపుకుంటున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.నాణ్యత లేని 'నకిలీ' బంగారం అమ్ముకుంటే అసలు రంగు బయటపడుతుంది.




ఈ తెల్ల కాగితం బిల్లుల వల్ల కొనుగోలుదారులకు జరిగే నష్టం అంతా ఇంతా కాదు. ఏదైనా అత్యవసరం వచ్చి కస్టమర్ అదే బంగారాన్ని తిరిగి అమ్ముకోవడానికో లేదా తాకట్టు పెట్టడానికో వెళ్లినప్పుడు అసలు కథ మొదలవుతుంది."ఇది మీరు మా దగ్గర కొన్న బంగారం కాదు. మా ముద్ర లేదు. ఇందులో ప్యూరిటీ లేదు" అంటూ సదరు దుకాణదారులు మాట మార్చడం ఇక్కడి వ్యాపారులకు పరిపాటిగా మారింది.కేంద్ర ప్రభుత్వం ప్రతీ బంగారు ఆభరణానికి 6 అంకెల హాల్‌మార్కింగ్ నంబర్ తప్పనిసరి చేసింది. ఈ నంబర్ ఉంటే బంగారం స్వచ్ఛత ఎంత అనేది కేంద్ర ప్రభుత్వ 'బి ఐ ఎస్ కేర్' యాప్‌లో స్పష్టంగా కనిపిస్తుంది. కానీ, ఇక్కడి వ్యాపారులు హాల్‌మార్క్ లేని తక్కువ క్వాలిటీ బంగారాన్ని అంటగడుతూ, రేపు పొద్దున కస్టమర్ ప్రశ్నిస్తే బుకాయించడానికి ఈ తెల్ల కాగితం బిల్లులను ఒక ఆయుధంగా వాడుకుంటున్నారు. వేరే ఊరిలో అమ్ముకుందామన్నా పక్కా బిల్లు లేకపోవడంతో దొంగ బంగారంగా అనుమానించే ప్రమాదం పొంచి ఉంది.

**ఆంధ్ర ప్రాంతాల వైపు కస్టమర్ల ప్రయాణం**


స్థానికంగా జరుగుతున్న ఈ దోపిడీని గమనించిన అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు పక్క రాష్ట్రమైన ఆంధ్రాలోని నమ్మకమైన షోరూమ్‌లను ఆశ్రయిస్తున్నారు. జంగారెడ్డిగూడెం, రాజమండ్రి, తాడేపల్లిగూడెం, ఏలూరు వంటి ప్రాంతాల్లోని ప్రముఖ బంగారు దుకాణాల్లో రూపాయి రూకతో సహా కంప్యూటర్ బిల్లు ఇస్తూ, ఖచ్చితమైన హాల్‌మార్క్ బంగారాన్ని విక్రయిస్తుండటంతో, స్థానిక ప్రజలు కిలోమీటర్ల కొద్దీ ప్రయాణించి అక్కడికి వెళ్లి కొనుగోలు చేస్తున్నారు. దీనివల్ల తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో జరగాల్సిన కోట్ల రూపాయల వ్యాపారం పక్క రాష్ట్రానికి తరలిపోతోంది. స్థానిక వ్యాపారుల స్వార్థం వల్ల మన రాష్ట్ర ఖజానాకు రావాల్సిన పన్నుల ఆదాయానికి భారీగా గండి పడుతోంది.అసలు చట్టం ఏం చెబుతోంది దుకాణదారుడి బాధ్యతలేంటో చూద్దాం, ఒక ఆదర్శవంతమైన పసిడి వ్యాపారంలో కొనుగోలుదారునికి, దుకాణదారునికి మధ్య జరగాల్సిన చట్టబద్ధమైన ప్రక్రియలు ఇవే: కేవలం తెల్ల కాగితాలపై చేత్తో రాసి ఇచ్చే బిల్లులు చట్ట విరుద్ధం మాత్రమే కాదు భవిష్యత్తులో వినియోగదారుడికి ఎలాంటి భద్రతా లేకుండా చేస్తాయి. బంగారం కొనుగోలు అమ్మకాలకు సంబంధించి భారత ప్రభుత్వం వాణిజ్య పన్నుల శాఖ మరియు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ విధించిన ముఖ్యమైన నిబంధనలు జిఎస్టి రూల్స్ ఇలా ఉన్నాయి బంగారు ఆభరణాలు కొనుగోలు చేసేటప్పుడు చట్ట ప్రకారం కంప్యూటరైజిడ్ జిఎస్టి ఇన్వాయిస్ పక్కా బిల్లు ఇవ్వడం తప్పనిసరి. ప్రస్తుతం బంగారం విలువ మరియు తయారీ కూలి మొత్తం పై 3% జిఎస్టి విధిస్తారు. ఒకవేళ జ్యువెలరీ షాపు వారు మేకింగ్ చార్జీలను విడిగా చూపిస్తే ఆ చార్జీలపై 5% జిఎస్టి వర్తిస్తుంది. దుకాణం యొక్క జీఎస్టీ నెంబర్ బిల్లులో స్పష్టంగా ముద్రించి ఉండాలి. బంగారం బరువు గ్రాముల్లో, క్యారెట్, ఆరోజు మార్కెట్ ధర, మేకింగ్ చార్జీలు, మరియు విధించిన జీఎస్టీ శాతం విడివిడిగా స్పష్టంగా కనిపించాలి. తిరిగి కొనుగోలు కస్టమర్ పాత బంగారం అమ్మితే ఎలాంటి జీఎస్టీ కట్ చేయకూడదు బిల్లు లేదనే సాకుతో రేటు భారీగా తగ్గించి దోపిడీ చేయడం అస్సలు చేయకూడదు. అలా చేస్తే దుకాణా దారుడు శిక్షార్హుడు అవుతాడు. నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు అశ్వారావుపేటలో ఇంత బహిరంగంగా పనుల దొంగతనం వినియోగదారుల మోసం జరుగుతున్న సంబంధిత శాఖల అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక ఉన్న మర్మమేమిటో అర్థం కావడం లేదు. ఇప్పటికైనా నిఘావర్గాలు ఉన్నతాధికారులు స్పందించి క్రింది శాఖల ద్వారా తక్షణ చర్యలు చేపట్టాలని నవతరం డిమాండ్ చేస్తుంది. వాణిజ్య పన్నుల శాఖ తక్షణమే స్థానిక బంగారు షాపులపై రైడ్ నిర్వహించి జిఎస్టి చెల్లింపులు,స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేయాలి. పన్ను ఎగవేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. దుకాణాల్లో ఉన్న బంగారంపై హాల్ మార్క్ మొక్క ఉందో లేదో నాణ్యత పరీక్షలు జరపాలి. నకిలీ బంగారాన్ని విక్రయించే ముఠాల లైసెన్సులు రద్దు చేయాలి. మోసపోయిన కస్టమర్లు బాధ్యతారహితంగా వ్యవహరించే వ్యాపారులపై టోల్ ఫ్రీ నెంబర్ 1915 కు ఫిర్యాదు చేసి తగిన బుద్ధి చెప్పాలి. స్థానిక ప్రజలారా మేల్కొనండి. రూపాయి రూపాయి కూడా పెట్టి కొనే పసిడి పై మీ హక్కులను కాపాడుకోండి. పక్కా బిల్లు ఇవ్వని దుకాణా దారులను నిలదీయండి. అక్రమార్కుల ఆట కట్టించే వరకు నవతరం ప్రజాపక్షాన పోరాడుతూనే ఉంటుంది.

# ప్రపంచంలోనే టాప్ 50 వేడి నగరాలు ఇండియాలోనే.. 11వ స్థానంలో జగిత్యాల



భారత దేశం ఎప్పుడూ లేనంతగా ఎండలతో అట్టుడికిపోతోంది. దేశంలో అనేక ప్రాంతాల్లో గరిష్ట స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. శుక్రవారం కూడా భారీగా ఎండలు నమోదయ్యాయి. ఇక, తెలంగాణలోని జగిత్యాలలో కూడా అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉదయం 43 డిగ్రీల ఎండలతో జగిత్యాల దేశంలోనే 11వ స్థానంలో ఉండటం విశేషం. ఉదయం ప్రపంచంలోనే అత్యధిక ఎండ (ఉష్ణోగ్రత) కలిగిన టాప్ 50 నగరాలు ఇండియాలోనే ఉన్నాయి.వాతావరణం, ఉష్ణోగ్రతలు వంటి వాటిని పరిశీలించే ఏక్యూఐ డాటా ప్రకారం.. శుక్రవారం ఉదయం 10.50 గంటలకు అత్యధిక ఎండలు ఇండియాలోనే నమోదయ్యాయి. టాప్ 50 నగరాల్లో ఇతర దేశాలకు చెందిన ఒక్క నగరం కూడా లేదంటే దేశంలో ఏ స్థాయిలో ఎండలు మండిపోతున్నాయో అర్థం చేసుకోవచ్చు. ఉదయం పదకొండు గంటలకు ముందే ఒడిశాలోని బాలంగిర్‌లో అత్యధికంగా 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మధ్యాహ్నం కూడా కాకముందే ఇలా అనేక చోట్ల గరిష్ట స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.రెండో స్థానంలో మహారాష్ట్రలోని చంద్రాపూర్ (44 డిగ్రీలు), మూడో స్థానంలో యూపీలోని ప్రయాగ్‌రాజ్ (44 డిగ్రీలు), నాలుగు, ఐదు స్థానాల్లో ఛత్తీస్‌గడ్‌లోని బిలాస్‌పూర్, మహాసముంద్ (44 డిగ్రీలు), ఆరవ స్థానంలో బిహార్‌లోని బుక్సర్ (44 డిగ్రీలు), ఏడో స్థానంలో ఛత్తీస్‌గడ్‌లోని దుర్గ్ (44 డిగ్రీలు), ఎనిమిదో స్థానంలో బిహార్‌లోని సాసారామ్ (43 డిగ్రీలు), తొమ్మిదో స్థానంలో ఛత్తీస్‌గడ్‌లోని భిలాయ్ (43 డిగ్రీలు), పదో స్థానంలో యూపీలోని మీర్జాపూర్ (43 డిగ్రీలు) నిలిచాయి. ఇక ఆ తర్వాతి స్థానంలో తెలంగాణకు చెందిన జగిత్యాల ఉంది.వాయువ్య భారతం నుంచి వేడిగాలులు వీయడం వల్ల ఈ పరిస్థితి తలెత్తుతోందని వాతావరణ నిపుణులు అంటున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో కూడా దాదాపు 45 డిగ్రీల వరకు ఎండలు నమోదయ్యే అవకాశాలున్నాయని ఐఎండీ తెలిపింది. ఒడిశా, ఛత్తీస్‌గడ్ మీదుగా మధ్యప్రదేశ్.. అటు నుంచి యూపీ, బిహార్, హరియాణా, ఉత్తర ప్రదేశ్‌లకు వడగాల్పులు వీస్తున్నాయని ఐఎండీ వివరించింది. ఈ నేపథ్యంలో ప్రజలు ఎండ ప్రభావానికి దూరంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

# వేసవి కాలంలో శరీరాన్ని చల్లబరిచే అద్భుతమైన పదార్థం ఇది.. కానీ జాగ్రత్తగా తీసుకోవాల్సిందే..



వేసవి కాలం కావడంతో శరీరానికి చల్లదనం ఇచ్చే ఆహారాలు, పానీయాల వినియోగం పెరుగుతోంది. శరీరానికి చల్లదనాన్ని ఇచ్చే సంప్రదాయ పదార్థాల్లో గోండ్ కతీరా కూడా ఒకటి. సహజసిద్ధమైన ఈ గమ్‌ను చాలామంది శర్బత్‌లు, మిఠాయిలు, కూలింగ్ డ్రింక్స్‌లో ఉపయోగిస్తుంటారు. శరీరాన్ని చల్లగా ఉంచడంలో, హైడ్రేషన్ మెరుగుపరచడంలో ఇది సహాయపడుతుంది. అయితే గోండ్ కతీరాను సరైన సమయంలో, సరైన మోతాదులో తీసుకోవడం చాలా ముఖ్యమని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. పోషకాహార నిపుణుల ప్రకారం, గోండ్ కతీరాను ఉదయం ఖాళీ కడుపుతో లేదా మధ్యాహ్నానికి ముందు సమయంలో తీసుకోవడం ఉత్తమం. ముఖ్యంగా వేసవిలో దీనిని రోజులో తొందరగా తీసుకోవడం వల్ల శరీరానికి చల్లదనం ఎక్కువగా అందుతుందని చెబుతున్నారు. రాత్రి సమయంలో లేదా అధిక మోతాదులో తీసుకుంటే జీర్ణక్రియ మందగించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా సున్నితమైన జీర్ణవ్యవస్థ ఉన్నవారికి ఇది భారంగా అనిపిస్తుందని పేర్కొంటున్నారు.


సరైన విధంగా నానబెట్టాలి..

గోండ్ కతీరా నీటిలో నానిన తర్వాత జెల్‌లా మారుతుంది. ఇదే దాని చల్లదనానికి ప్రధాన కారణం. అయితే ఈ జెల్ ఆకృతి కొందరిలో జీర్ణక్రియను నెమ్మదింపజేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే దీన్ని సరైన విధంగా తీసుకోవడం అవసరమని సూచిస్తున్నారు. గోండ్ కతీరాను తీసుకునే ముందు ఒకటి నుంచి రెండు టీ స్పూన్ల మోతాదులో రాత్రంతా నీటిలో నానబెట్టాలని సూచిస్తున్నారు. తరువాత తయారైన జెల్‌లో ఒకటి నుంచి రెండు టేబుల్ స్పూన్ల వరకు తీసుకోవచ్చు. దీన్ని తగినంత ద్రవాలతో కలిపి తీసుకోవడం మంచిదని చెబుతున్నారు. అయితే పొడిగా నేరుగా తినకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాగే గోండ్ కతీరా అందరికీ ఒకేలా అనుకూలించదని కూడా నిపుణులు చెబుతున్నారు. కడుపు ఉబ్బరం, ఐబీఎస్, తరచుగా గ్యాస్ సమస్యలు ఉన్నవారు జాగ్రత్తగా తీసుకోవాలని సూచిస్తున్నారు. అలాగే తక్కువ బీపీ ఉన్నవారు, ఇప్పటికే అధిక ఫైబర్ ఆహారం తీసుకునేవారు, జీర్ణక్రియ నెమ్మదిగా ఉండేవారు కూడా మోతాదుపై శ్రద్ధ పెట్టాలని చెబుతున్నారు. రోజంతా తక్కువ నీరు తాగే అలవాటు ఉన్నవారికి కూడా ఇది అసౌకర్యం కలిగించే అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు.

భారీ భోజనం తరువాత వద్దు..

అనారోగ్యం నుంచి కోలుకుంటున్నవారు లేదా ఆకలి తక్కువగా ఉన్నవారు కూడా దీన్ని జాగ్రత్తగా తీసుకోవాలని సూచిస్తున్నారు. కొంతమంది మహిళలకు పీరియడ్స్ సమయంలో గోండ్ కతీరా తీసుకుంటే అధిక చల్లదనం కారణంగా అసౌకర్యంగా అనిపించే అవకాశం ఉంటుందని నిపుణులు వివరిస్తున్నారు. వ్యాయామానికి ముందు, భారీ భోజనం చేసిన వెంటనే లేదా మందులతో పాటు గోండ్ కతీరా తీసుకోవద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా మందులు తీసుకునే సమయానికి గోండ్ కతీరా మధ్య కనీసం రెండు నుంచి మూడు గంటల గ్యాప్ ఉండాలని సూచిస్తున్నారు. సరైన మోతాదులో, సరైన సమయంలో తీసుకుంటే గోండ్ కతీరా వేసవిలో శరీరానికి చల్లదనం అందించే మంచి సహజ పదార్థంగా ఉపయోగపడుతుంది. అయితే వ్యక్తిగత జీర్ణక్రియ, నీటి వినియోగం, ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తీసుకోవడం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

# రాష్ట్రంలో 16 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్ల బదిలీ




హైదరాబాద్ : రాష్ట్రంలో వివిధ జిల్లాలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు,డిప్యూటీ కలెక్టర్లు గా పనిచేస్తున్న మొత్తం 16 మంది అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. వరంగల్‌లో అడిషనల్ కలెక్టర్‌గా పనిచేస్తున్న గట్టు సంధ్యారాణిని నిర్మల్ జిల్లాకు, నిర్మల్‌లో ఉన్న ఎల్ కిషోర్ కుమార్‌ను వరంగల్‌కు అదే హోదాలో బదిలీ చేసింది.సిద్దిపేటలో పనిచేస్తున్న డి.నాగరాజమ్మను అదే జిల్లాలో డీఆర్‌వోగా నియమించింది. రాష్ట్రంలో చీఫ్ ఎలక్టొరోల్ అధికారిగా ఉన్న ఆర్ దశరథ్‌ను నల్గొండ డీఆర్‌వోగా , మల్కాజిగిరిలో పనిచేస్తున్న మాలతి సముద్రాలను అక్కడే డీఆర్‌వోగా, డిప్యుటేషన్‌పై మైనారిటీ వెల్ఫేర్‌లో పనిచేస్తున్న నాగలక్ష్మిని మహబూబాబాద్ డీఆర్‌వోగా బదిలీ చేసింది.హనుమకొండలో ఆర్డీవోగా పనిచేస్తున్న రాథోడ్ రమేష్‌ను నిర్మల్ జిల్లా డీఆర్‌వోగా, జీఏడీలో ఉన్న డి ప్రేంరాజ్‌ను సూర్యాపేట డీఆర్‌వోగా బదిలీ చేసింది. వీరితో పాటు మరికొందరిని డీఆర్‌వోలుగా, ఆర్డీవోలుగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.